# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 244 (కాంప్లిమెంటరీ కాపీ) 20-5 - 2024 పేజీలు : 12

Digital Edition


## నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు

- నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం
- నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా..
- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు
- అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్ష
- పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ

2లో..



నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని,నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తామని పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ హెచ్చరించారు.ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మి మోసం చేస్తున్నారని తెలిపారు. తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు ష్టపోతున్నారన్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# మేం అదే తప్పు చేసినం

## అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం : కేటీఆర్

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి రెండే రెండు కారణాలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్

- ఒకటి.. తామ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయలేకపోవడం
- కొన్ని వర్గాలను దూరం చేసుకోవటం మరో కారణం



బీఆర్ఎస్ కార్య నిర్వహాక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర కామెంట్లు చేశారు. ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొనగా.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. రెండే రెండు ప్రధాన కారణాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని క్షేత్రస్థాయి వరకు చెప్పుకోలేకపోవటం ఒక కారణమైతే..కొన్ని వర్గాలను దూరం చేసుకోవడమే తాము చేసిన రెండో తప్పు అని కేటీఆర్ పేర్కొన్నారు.

అయితే.. అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రుణమాఫీ విషయంలో రోజుకో మిగితాది 2లో...

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి రెండే రెండు కారణాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్.. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకటి.. తామ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో ప్రచారం చేసుకోలేకపోవటమైతే.. కొన్ని వర్గాలను దూరం చేసుకోవటం మరొక కారణంగా చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలవాలన్నారు కేటీఆర్.

## కేబినెట్ భేటీకి ఈసీ అనుమతి

- నేడు మధ్యాహ్నం సమావేశం



తెలంగాణ కేబినెట్ సమావేశానికి ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఈ భేటీలో పాల్గొన వద్దని ఆంక్షలు విధించింది. నేడు మధ్యాహ్నం కేబినెట్ భేటీ కానుంది.తెలంగాణ కేబినెట్ సమావేశానికి ఎట్టకేలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే కేబినెట్ భేటీపై కొన్ని షరతులు విధించింది. కేబినెట్ సమావేశంలో అత్యవసరమైన విషయాలపైనే చర్చించాలని తెలిపింది

## తెలంగాణలో వీసీల నియామకంపై కసరత్తు

- 10 యూనివర్సిటీలకు 1382 అప్లికేషన్లు
- కేయూకు పెరిగిన పోటీ
- లీడర్ల చుట్టూ ప్రదక్షిణలు




తెలంగాణలోని యూనివర్సిటీల వైస్ ఛాన్స్ లర్ల పదవీ కాలం మే 21తో ముగియనుంది. దీంతో కొత్త వీసీల నియామకాలకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ ఛాన్స్ లర్ల పదవీ కాలం మరో రెండు రోజుల్లో ముగియనుంది. 2021 మే 21న అప్పటి ప్రభుత్వం వర్సిటీలకు వీసీలను నియమించగా.. వారి మూడేళ్ల పదవీకాలం ఈ నెల 21తో పూర్తి కానుంది. దీంత కొత్త వీసీల నియామకం కోసం ఇప్పటికే ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించగా.. రాష్ట్రంలోని పది యూనివర్సిటీలకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. దీంతో సెర్చ్ కమిటీల భేటీ అనంతరం రాష్ట్రంలోని మిగితాది 2లో...



## ఆ 2 జిల్లాల పేర్లు మార్పు

- సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన..!

పది జిల్లాలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు 33 జిల్లాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేసిన ఈ కొత్త జిల్లాలకు.. తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన యోధులు, రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల పేర్లు పెట్టిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో రెండు జిల్లాల పేర్లు మార్చేందుకు యోచిస్తున్నట్టు.. మిగితాది 5లో...

## జూన్ 3న లా సెట్, పీజీఎల్ సెట్ పరీక్షలు

హైదరాబాద్,

తెలంగాణలో లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 పరీక్షలను జూన్ 3న నిర్వహిస్తున్నట్లు సెట్ కన్వీనర్ విజయలక్ష్మి తెలిపారు. రూ.2,000 ఆలస్య రుసుంతో మే 20వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో ఏవైనా తప్పులు దొర్లితే మే 20 నుంచి 25వ తేదీ వరకు సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ అందుబాటులో ఉంచనున్నట్లు- వెల్లడించారు. జూన్ 3వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ తెలిపారు.

## రాజీనామా చేసేందుకు సిద్ధం

- మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన ప్రకటన..!



మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే రాజీనామా చేసి.. అన్ని వదిలేసి వెళ్లిపోతానంటూ కీలక ప్రకటన చేశారు. అయితే.. ఓ భూమి విషయంలో చెలరేగుతున్న వివాదం విషయంలో ఈ వ్యాఖ్యలు చేశారు మల్లారెడ్డి. తన దగ్గరున్న డాక్యుమెంట్లు ఫేక్ అని నిరూపిస్తే.. రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రిని, సంబంధిత అధికారులను కలుస్తానంటూ చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన ప్రకటన చేశారు. తాను రాజీనామా చేసేందుకు సిద్ధమంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మిగితాది 2లో...

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా వానలు

### అండమాన్ ను తాకిన నైరుతి రుతుపవనాలు

నైరుతి రుతుపవనాలు అండమాన్ ను తాకినట్లు ఐఎండీ ప్రకటించింది. ఈ ఏడాది ప్రీ మాన్‌సూన్ సీజన్ లో తొలి అల్పపీడనం ఏర్పడనుందని తెలిపింది. ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రుతుపవనాల గమనంపై భారత వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. నైరుతి రుతుపవనాలు అండమాన్‌ను తాకినట్లు ప్రకటించింది. రుతుపవనాలు ప్రస్తుతానికి మాల్దీవులు, కొమోరిన్, దక్షిణ బంగాళాఖాతంలో విస్తరించాయని పేర్కొంది. మిగితాది 5లో...



# మేం అదే తప్పు చేసినం

(మొదటిపేజీ తరువాయి)

దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు.. వారు నియామకపత్రాలు ఇచ్చి వారే ఉద్యోగాలు ఇచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సొంత డబ్బా కొట్టుకోవడం రేవంత్ రెడ్డికి ముందు నుంచే అలవాటే అని విమర్శించారు. పదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని కేటీఆర్ వివరించారు.

దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. బీజేపీ వాళ్లు అయోధ్య గుడికట్టి ఓట్లడుగుతున్నారని, అలాగైతే తాము కూడా యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించామని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలిచిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని కేటీఆర్ తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేయాలంటే.. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నల్గొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాకేష్ రెడ్డి స్వయంకృషితో పైకి వచ్చాడని.. అతను గెలిస్తే యువత తరపున చట్టసభల్లో గొంతెత్తుతారని చెప్పుకొచ్చారు.



# రాజీనామా చేసేందుకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

అడ్లూరి లక్ష్మణ్‌కు సవాల్ విసిరారు. అయితే.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ పరిధి సుచిత్రలోని ఓ భూమి వివాదం విషయంలో.. మల్లారెడ్డికి లక్ష్మణ్‌కు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఆ భూమి నాదంటే నాదని ఒకరికొకరు వాదించుకుంటున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు మల్లారెడ్డి సవాల్ విసిరారు. సుచిత్రలోని తన భూమి పత్రాలు ఫేక్ అని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు తాను సిద్ధమంటూ మల్లారెడ్డి ఛాలెంజ్ చేశారు. మరి ఆ భూ పత్రాలు సరైనవి అయితే.. రాజీనామా చేసేందుకు సిద్ధమా అని లక్ష్మణ్‌కు సవాల్ విసిరారు. తనది తప్పు అని నిరూపిస్తే అన్నీ వదిలేసి వెళ్లిపోతానని మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాళ్లవే అన్నీ ఫోర్జరీ డాక్యుమెంట్స్ అని మల్లారెడ్డి ఆరోపించారు. ఈ వ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి, సంబంధిత కలెక్టర్లను కలుస్తానని.. తన దగ్గరున్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ అన్ని చూపిస్తానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు మే 20న సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ తీసుకున్నట్టు తెలిపారు.

ఇదిలా ఉంటే.. సుచిత్రలోని వివాదాస్పద భూమిని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ సుచిత్రా పరిధిలోని 82 సర్వే నంబర్‌లోని వివాదాస్పద 1.6 ఎకరాల భూమిలో ప్రస్తుతం సర్వే చేస్తున్నారు. సర్వే చేస్తున్న భూమి దగ్గరకు వచ్చారు మల్లారెడ్డితో పాటు, భూమి తమదేనని వాదిస్తున్న 15 మంది కూడా వచ్చారు. ఇప్పటికే తమ దగ్గరున్న డాక్యుమెంట్స్‌ను ఇరు వర్గాల వారు అధికారులకు ఇచ్చారు. దీంతో.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. పోలీసులు భారీగా మోహరించారు.

కాగా.. ఇదే భూమి విషయంలో శనివారం ఘర్షణ వాతావరణం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మల్లారెడ్డి మీద, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆ 2 జిల్లాల పేర్లు మార్పు

(మొదటిపేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డే సూచనప్రాయంగా ప్రకటించినట్టు సమాచారం.

సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్కు చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి .. మరో కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే.. తెలంగాణ సంక్షిప్త పదాన్ని పట్టుబట్టి మరీ.. టీఎస్ నుంచి టీజీ గా మార్చుతూ గెజిట్ కూడా విడుదల చేశారు. త్వరలోనే.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని, అఫీషియల్ లోగోను కూడా మార్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. కాగా.. ఇప్పుడు రెండు జిల్లాల పేర్లు కూడా మార్చుతామంటూ సీఎం రేవంత్ రెడ్డి.. సూచనప్రాయంగా ఓ కీలక ప్రకటన చేశారు.

పరిపాలన సౌలభ్యం కోసం.. పది జిల్లాలతో ఏర్పాడిన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం 33 జిల్లాలుగా విభజించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో.. తెలంగాణ కోసం కొట్లాడిన ప్రముఖుల పేర్లు, చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాంతాల పేర్లను జిల్లాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం నామకరణం చేసింది. ఇందులో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లాకు గోండు వీరుడు కొమురం భీం పేరు, కొత్తగూడెం జిల్లాకు పుణ్యక్షేత్రం భద్రాద్రి పేరును, భూపాలపల్లి జిల్లాకు తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ పేరు, గద్వాల జిల్లాకు శక్తిపీఠం జోగులాంబ పేరు, భువనగిరి జిల్లాలకు పుణ్యక్షేత్రం యాదాద్రి పేరు, సిరిసిల్ల జిల్లాకు వేములవాడ రాజన్న పేరును పెట్టారు.

కాగా.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. మరో రెండు జిల్లాల పేర్లను మార్చాలని యోచిస్తోంది. అందులో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏదైనా ఒక జిల్లాకు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును పెట్టనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి సూచనాప్రాయంగా చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో రెండు జిల్లాల పేర్లు త్వరలోనే మారుబోతున్నట్టు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే.. తెలంగాణలో 33 జిల్లాల ఏర్పాటు ప్రక్రియ హేతుబద్ధంగా జరగలేదని ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి కాంగ్రెస్ ఆరోపిస్తూనే ఉంది. కాగా.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా ఈ మాటను ప్రస్తావించింది. జిల్లాలను ఇష్టామొచ్చినట్టు ఇబ్బడి ముబ్బడిగా, ఏమాత్రం ఆలోచించకుండా.. 33 జిల్లాలుగా విభజించారని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే విమర్శరించటం గమనార్హం. మరి ఇప్పుడు కేవలం పేర్లు మాత్రమే మార్చుతారా లేదా జిల్లాల సరిహద్దులను కూడా మార్చే అవకాశం ఉందా అన్నది చర్చ జరుగుతోంది.



# కేబినెట్ భేటీకి ఈసీ అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు కేబినెట్ సమావేశానికి హాజరు కాకూడదని ఆదేశించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం మంత్రి వర్గ సమావేశం జరగాల్సి ఉంది కానీ ఈ సమావేశానికి ఈసీ అనుమతి ఇవ్వకపోవడంతో వాయిదా పడింది. తాజాగా కేబినెట్ భేటీకి ఈసీ అనుమతి ఇచ్చింది.

**రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చ**

రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతాంగానికి సంబంధించిన పలు కీలకమైన అంశాలపై చర్చించాలని మంత్రి వర్గం నిర్ణయించింది. అయితే శనివారం కేబినెట్ భేటీకి ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాకపోవడంతో వాయిదా పడింది. కేబినెట్ భేటీకి ప్రభుత్వం ముందుగానే అనుమతి కోరినా ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ విభాగాల అధికారులు శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వేచి చూశారు. రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో భేటీ వాయిదా పడింది.

రైతాంగానికి సంబంధించిన అత్యవసరమైన అంశాలతో పాటు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ, రాష్ట్ర పునర్విభజనకు పదేండ్లు పూర్తి కానున్న నేపథ్యంలో ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న అనేక అంశాలపై కేబినెట్ లో చర్చించాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. తాజాగా ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి ఇవ్వడంతో...సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంతో సమావేశం నిర్వహించనున్నారు.



నేడు కేబినెట్ భేటీ

తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారైంది. ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది.

**రేవంత్ రెడ్డి కేబినెట్ లో మరో ఆరుగురికి ఛాన్స్**

తెలంగాణలో మంత్రి వర్గం విస్తరణపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత కేబినెట్ లో సీఎంతో కలిపి మొత్తం 12 మంది మంత్రులు ఉన్నారు. సాధారణంగా ముఖ్యమంత్రితో కలిపి కేబినెట్ లో మొత్తం 18 మంది మంత్రులు ఉండొచ్చు. అంటే ఇంకా రేవంత్ కేబినెట్ లో ఆరుగురి వరకు అవకాశం ఉంది. అయితే కేబినెట్ లో చోటు దక్కించుకోవడం కోసం ఆశావహులు ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారు. మొదట్లో లోక్ సభ ఎన్నికలు అనంతరమే కేబినెట్ విస్తరణ ఉంటుందని పీసీసీ వర్గాలు వెల్లడించినా..... ఇప్పటివరకు దాని ఊసే లేదు. మిగిలిన ఆరుగురు మంత్రులను జిల్లాలు, సామాజిక వర్గం ఆధారంగా ఎంపిక చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే అనేక సార్లు తెలిపారు. ప్రస్తుతం కేబినెట్ లో హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. వరంగల్, నల్గొండ, కరీంనగర్ నుంచి ఇద్దరు చొప్పున మంత్రులు ఉండగా...... మహబూబ్ నగర్ లో ముఖ్యమంత్రితో కలిపి ఇద్దరు మంత్రులు, మెదక్ లో ఒకరు.....ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రాతినిధ్యం లేని జిల్లాలకు అవకాశం కల్పిస్తూ......సామాజిక వర్గాల వారీగా ఈ ఖాళీలను భర్తీ చేయనున్నారు.

## నకిలీ విత్తనాలతో రైతులను

# మోసం చేయాలని చూస్తే సహించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

. సిద్ధిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను



సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సిద్ధిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందని, నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.

## తెలంగాణలో వీసీల

# నియామకంపై కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వైస్ ఛాన్స్ లర్ లను నియమించే అవకాశం ఉంది. వీసీల నియామకాలకు ఈసీ ఇప్పటికే అనుమతి ఇచ్చింది.

**10 వర్సిటీలు.. వందల సంఖ్యలో అప్లికేషన్లు**

రాష్ట్రంలో మొత్తంగా 12 ప్రభుత్వ యూనివర్సిటీలు ఉండగా.. అందులో 10 వర్సిటీలకు వీసీల నియామకానికి సర్కారు కసరత్తు చేస్తుంది. ఆర్జీయూకేటీ బాసర ట్రిపుల్ ఐటీతో పాటు హైదరాబాద్ కోఠి మహిళా యూనివర్సిటీ వీసీల నియామకానికి వివిధ సమస్యలున్నాయి. ఇక రాష్ట్రంలోని పది యూనివర్సిటీల్లో ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్), జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (హైదరాబాద్), జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (హైదరాబాద్), పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ (హైదరాబాద్), కాకతీయ యూనివర్సిటీ (వరంగల్), శాతవాహన యూనివర్సిటీ (కరీంనగర్), తెలంగాణ యూనివర్సిటీ (నిజామాబాద్), మహాత్మాగాంధీ యూనివర్సి టీ (నల్గొండ), పాలమూరు యూనివర్సిటీ (మహబూబ్ నగర్) ఉన్నాయి. ఆయా యూనివర్సిటీలకు వైస్ ఛాన్స్ లర్ల పదవీకాలం మే 21 ముగియనుండటంతో కొత్త



వీసీలను నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే అర్హులపై ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. దీంతో మొత్తం 10 యూనివర్సిటీలకు 312 మంది 1,382 దరఖాస్తులు సమర్పించారు. ఒక్కొక్కరు మూడు, నాలుగు యూనివర్సిటీలకు దరఖాస్తు పెట్టుకోవడంతో పెద్ద ఎత్తున అప్లికేషన్లు వచ్చాయి. ఇందులో అత్యధికంగా అంబేద్కర్ యూనివర్సిటీకి 208, ఉస్మానియాకు 193, పాలమూరు 159, శాతవాహన 158, మహాత్మాగాంధీ యూనివర్సిటీకి 157 చొప్పున పెద్ద సంఖ్యలో అప్లికేషన్ పెట్టుకున్నారు.

**కేయూకు పెరిగిన పోటీ**

కాకతీయ యూనివర్సిటీని 1976లో ఏర్పాటు చేయగా.. ఇప్పటివరకు 14 మంది ప్రొఫెసర్లు వైస్ ఛాన్స్ లర్లుగా పని చేశారు. ప్రస్తుతం వీసీగా పని చేస్తున్న తాటికొండ రమేశ్ పని తీరుపై తీవ్ర విమర్శలు ఉండగా.. కేయూకు కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. గతంలో పది నుంచి 12 మంది మాత్రమే వచ్చే దరఖాస్తుల సంఖ్య ఇప్పుడు 55కు చేరింది. కాగా కేయూ 15వ వీసీ పోస్ట్ కోసం ప్రొఫెసర్ గా పదేళ్ల అనుభవం కలిగిన వారితో పాటు మాజీ వీసీలు, రిటైర్డ్ ప్రొఫెసర్లు కూడా పోటీ పడుతున్నారు. ఇందులో ప్రస్తుత వీసీ తాటికొండ రమేశ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, ఇదివరకు కేయూ వీసీగా పనిచేసిన బి. వెంకటరత్నం, మహాత్మగాంధీ వర్సిటీ వీసీగా పని చేసిన ఖాజా అల్తాఫ్ హుస్సేన్, శాతవాహన వీసీగా చేసిన ఎండీ.ఇక్బాల్ అలీతో పాటు ప్రొఫెసర్లు మంద అశోక్ కుమార్, మల్లారెడ్డి, బన్న అయిలయ్య కూడా ప్రయత్నాలు చేస్తుండటం గమనార్హం.

**లీడర్ల చుట్టూ ప్రదక్షిణలు**

వీసీల నియామకానికి కసరత్తు ప్రారంభించిన ప్రభుత్వం ఆల్రెడీ సెర్చ్ కమిటీలను కూడా నియమించింది. ఇందులోయూజీసీ నామినీ, యూనివర్సిటీ నామినీ, సర్కారు నామినీ ఇలా ముగ్గురు సభ్యులు ఉంటారు. కాగా వీరంతా భేటీ అయి నిర్ణయం తీసుకుని ముగ్గురి పేర్లను గవర్నర్ కు పంపాల్సి ఉంటుంది. అందులో ఒకరిని గవర్నర్ వీసీగా నియమిస్తారు. కానీ ప్రస్తుతం తెలంగాణలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండటంతో కోడ్ ముగిసిన తరువాత వీసీ పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కాగా వీసీ పోస్టు కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు ప్రొఫెసర్లు వారివారి జిల్లాల్లోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు చుట్టూ తిరుగుతున్నారు. పోస్టు తమకే వచ్చేలా చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. కాగా మరికొద్ది రోజుల్లోనే వర్సిటీలకు నూతన వీసీలు రానుండగా.. అందులో ఎవరెవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.

# తినోళ్లకు తిన్నంత అనారోగ్యం

- **పాడైపోయిన పదార్థాలు.. కాలం చెల్లిన మసాలాలు**
- **వంటగదులు అపరిశుభ్రం.. మళ్లీ మళ్లీ నూనెల వినియోగం**
- **రాష్ట్రంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, మండీలు, బేకరీల్లో పరిస్థితి**
- **ఆహార భద్రత అధికారుల తనిఖీల్లో నివ్వెరపోయే అంశాలు వెలుగులోకి..**

పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు... కల్తీ మసాలాలు.. మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు.. అపరిశుభ్రమైన వంటశాలలు.. రాష్ట్రంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, మండీలు, ఐస్‌క్రీం పార్లర్లు, కాఫీ షాప్‌లలో పరిస్థితి ఇది. సాధారణ హోటళ్లలోనే కాదు ప్రముఖ రెస్టారెంట్లలోనూ ఇదే దుస్థితి ఉంది. ఘుమఘుమలాడే వాసనలు, ఆకర్షణీయ రంగులు, వేడి వేడిగా వడ్డన ఆకట్టుకుంటున్నా తింటే అనారోగ్యం తథ్యం. వైద్య ఆరోగ్యశాఖ అధీనంలోని రాష్ట్ర ఆహార భద్రత విభాగం గత 20 రోజులుగా 67 చోట్ల తనిఖీలు చేపట్టగా.. సగానికి పైగా చోట్ల నిబంధనల ఉల్లంఘనలు, ఆహార కల్తీ ఉన్నట్లు తేలింది. నివ్వెరపోయే అంశాలు వెలుగు చూశాయి. బాగా పేరొందిన, అత్యంత ప్రముఖ, ఆదివారం నాడు రద్దీతో కళకళలాడే కొన్ని రెస్టారెంట్లు, కాఫీ షాపులు, బేకరీల్లోనూ శుచీశుభ్రత లేని వంటశాలలు..

చెడిపోయిన పదార్థాలు... బూజుపట్టిన కూరగాయలు.. ఫ్రిజ్‌లలో వండి నిల్వఉంచిన పదార్థాలను అధికారులు గుర్తించారు. పలుచోట్ల నకిలీ బ్రాండ్‌ల వాటర్ బాటిళ్లు, కోల్డ్ చైన్ లేకుండా నిల్వ ఉంచిన పదార్థాలు, కాలం చెల్లిన మసాలాలు, చీజ్, సిరప్, శాండ్‌విచ్ బ్రెడ్‌లు, కల్తీ పదార్థాలు వెలుగుచూశాయి. ఓ ప్రముఖ సూపర్ మార్కెట్‌లో నిర్వహించిన తనిఖీల్లో చాక్లెట్లు గడువు తీరిపోయి.. లీకవుతున్నట్లు గుర్తించారు. జీహెచ్ఎంసీ పరిధిలో గతేడాది 14,889 నమూనాలు సేకరించగా.. వీటిలో 3,803 నమూనాలు సేకరించిన హోటళ్లకు నాణ్యత మెరుగుపర్చుకోవాలని సూచించారు. 2,534 శాంపిళ్లు నాణ్యతగా లేవని గుర్తించారు. 311 శాంపిళ్లలో భారీగా కల్తీ ఉన్నట్లు నిర్ధారించారు.

తాజాగా తనిఖీల్లో గుర్తించిన అంశాల్లో కొన్ని..

తెలుగు రాష్ట్రాల్లో ఒక ప్రాంతానికి సంబంధించిన రుచులు ప్రత్యేకం అన్న ప్రచారంతో లక్డీకాపుల్‌లో నిర్వహిస్తున్న రెస్టారెంట్‌లో పురుగులు పట్టిన మైదా, చింతపండు సహా ఇతర పదార్థాలను, గడువు తీరిన పాల ప్యాకెట్లను వినియోగిస్తున్నారు.

హయత్‌నగర్‌లోని ఒక మండీలో వంటగది మురికిమయంగా ఉంది. మురుగునీరు, మూతలేని డస్ట్ బిన్‌లు, బొద్దింకలు, ఈగల మధ్య ఆహారం తయారు చేస్తున్నారు. సింథటిక్ రంగుల్ని వాడుతున్నారు.

ఓ వెజ్ రెస్టారెంట్‌లో ఫంగస్ సోకిన క్యారెట్లు ఉన్నాయి. వండిన వెజ్ బిర్యానీని ఫ్రిజ్‌లో నిల్వ ఉంచారు. వంటగదిలో మురుగునీరు నిల్వ ఉంది. ఉపయోగిస్తున్న ఆహార పదార్థాలకు లేబుళ్లు లేవు.

హైదరాబాద్ బార్కస్‌లోని ఒక ఇండో అరబిక్ రెస్టారెంట్‌లో కాలం చెల్లిన పదార్థాలు వినియోగిస్తున్నారు. లేబుళ్లు లేని వాటర్ బాటిళ్లు విక్రయిస్తున్నారు.

బంజారాహిల్స్‌లోని ఓ పెద్ద మాల్‌లోని పేరొందిన ఫుడ్‌స్టాళ్లలోని ఆహారంలో నాణ్యతలేదని తేలింది.

ప్రఖ్యాత బిస్కట్‌ల బేకరీలో కాలం తీరిన బిస్కెట్‌లు, రస్క్‌లు, క్యాండీలు, చాక్‌లెట్ కేక్‌లు విక్రయిస్తున్నారు.

ఒక ప్రముఖ ఐస్‌క్రీం అవుట్‌లెట్‌లో కాలం చెల్లిన స్ట్రాబెర్రీ పేస్ట్, నిల్వ నిబంధనలు పాటించని పైనాపిల్ టిట్‌బిట్ క్యాన్‌లు, తయారీ, ఎక్స్‌పైరీ తేదీలు లేని కేక్‌లు, పేస్ట్రీలు వాడుతున్నారు.

నాణ్యతా మృగ్యం

హోటళ్లలో వంటల తయారీకి ఉపయోగిస్తున్న పదార్థాల్లో నాణ్యత లేకపోగా చాలావరకు కాలం చెల్లినవి, పాడైపోయినవి ఉంటున్నాయని ఆహార భద్రత తనిఖీ అధికారి ఒకరు తెలిపారు. గడువు తీరినవి, ఎలాంటి బ్రాండ్ లేని పాల ప్యాకెట్లను తక్కువ ధరకు కొని వాడుతున్నారని పేర్కొన్నారు. వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచుతున్నారని, ఆర్డర్లు వచ్చినప్పుడు వేడి చేసి, మసాలాలు కలిపి ఇస్తున్నారని వివరించారు.

## రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి చేయూత



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాదారపు అనిల్ కుమార్(22)అనే యువకుడు నిర్మల్ జిల్లా కడెం గ్రామానికి వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురి అయ్యి ప్రాణాలు కోల్పోయాడు.మృత్తునికి భార్య,7 నెలల కూతురు ఉన్నారు.విషయం తెలుసుకున్న భూపతిపూర్ గ్రామానికి చెందిన కచేరి కాడ ముచ్చట్లు అనే గ్రూప్ సభ్యులు చలించి మృతుని కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరం అని వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని, హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని అన్నారు.దాతలు ఎవరైనా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, మా గ్రూప్ తరుపున ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు.



ప్రజా గొంతుక న్యూస్/

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ర్యాకల్దేవ్ పల్లి గ్రామానికి చెందిన బొడిగ కొమురయ్య గౌడ్ (60) అనే గీతా కార్మికుడు శనివారం రోజున వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం. బాధితున్ని కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు..కొమురయ్య గౌడ్ కు తల, నడుము భాగంలో బలమైన గాయాలు తలిగాయని డాక్టర్లు తెలిపారు.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు... నిరుపేద గీత కార్మికుడైన కొమురయ్య గౌడ్ కు ప్రభుత్వం వెంటనే ఎక్స్గ్రేషియా , తక్షణ సహాయం అందించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రభుత్వంముందుగాబీసీ జనాభాగణనచేసి,రిజర్వేషన్లు కల్పించి, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్,విడుదలచేయాలి.

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు.**



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

బీఆర్ఎస్,ప్రభుత్వహాయంలో బీసీలు పూర్తిగా నష్టపోయారని,బహుజన్,సమాజ్,పార్టీజిల్లాఅధ్యక్షుడు ఆకేపోగురాంబాబు అన్నారు. ఆదివారంఆయనమీడియాతోమాట్లాడుతూ,బీఆర్ఎస్,ప్రభుత్వ హాయంలో పంచాయితీరాజ్,చట్టంలోసవరణలుచేసిందన్నారు. సవరణలోభాగంగా బీసీల రిజర్వేషన్లను 34శాతం నుంచి23శాతంకుతగ్గించిబీసీలకుపూర్తిగా అన్యాయం చేయడం జరిగిందనీఆయనఅన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగావ్యవహరించి బీసీలను పూర్తిగా అణిచివేసిందన్నారు. రిజర్వేషన్లనుతగ్గించడంతోస్థానికసంస్థల ఎన్నికల్లోబీసీలుపూర్తిగానష్టపోయారని ఆకేపోగు.రాంబాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా బీసీలజనాభాగణనచేయాల నిరాంబాబుడిమాండ్ చేశారు. జనాభా గణనఅనంతరంజనాభా దామాషాప్రకారంరిజర్వేషన్లను పెంచాలన్నారు. ఆతర్వాతనేస్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని రాంబాబు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలుపూర్తిగానష్టపోయేఅవకాశంఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి బీసీ జనాభా గణన చేయకుండా,రిజర్వేషన్లను పెంచకుండా స్థానిక సంస్థలఎన్నికలనోటిఫికేషన్, విడుదలచేస్తే,బహుజన్,సమాజ్,పార్టీఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గ ప్రజలకు మద్దతుగా పోరాటాలు చేస్తామనీ రాంబాబుహెచ్చరించారు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు జక్క సుదాకర్ రెడ్డి ఆధ్యక్షతవహించారు.నాయకులు మాట్లాడుతూ రాబోవు సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కలిసికట్టుగా, ఐకమత్యంతో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన ఆభ్యర్ది ని గెలిపించుకోవాలని అన్నారు.రిజర్వేషన్ ఏది వచ్చినా, పార్టీ ఎవరిని నీలబెట్టినా పార్టీ నిర్ణయం ప్రకారం కట్టుబడి ఆ అభ్యర్ధి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.తప్పకుండ సర్పంచ్, ఎంపీటీసీ లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీసురుగురాజమ్మ,ఆదిమహా విష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతంజంగారెడ్డి,పందుల నాగేశ్,రామాలయ చైర్మన్ దాచేపల్లిమనోహర్, సినియర్ నాయకులుసురుగుశ్రీను,బొమ్మమైసయ్య,వరకాంతంరంగారెడ్డి,సురుకంటి.సత్తిరెడ్డి,రాసాలజంగయ్యపనాలరాజురెడ్డి,బొమ్మ లింగస్వామి,ఎండి ఫకీర్ మహ్మద్, బొమ్మ రాములు,పెంబల్లయాదయ్య, చీమర్లలింగస్వామి,పులిగిల్లరామచారి,కోయిగూరబాబు,బూషిరెడ్డినరేందర్ రెడ్డి, చీమకంద్లశ్రీను,ఊదరి రమేశ్,పీనింటిలక్ష్మారెడ్డి,బొంగు సాయి,కొండక్రిష్ణ,బొమ్మ యాదయ్య,బొమ్మనరసింహా,చింతలగణేశ్,ఎం సాయి,గట్టు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## తాళి పేరు ప్రాజెక్ట్ సాంకేతిక పనులు ముగించుకొని త్వరలో ట్రయల్ రన్..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు వద్ద ప్రత్యేక సాంకేతికత పనులు సాగుతున్నాయి. త్వరలో సాఫ్ట్వేర్ పనులను పూర్తిచేసి ట్రయల్ రన్ వేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఎం బ్రేక్స్ వంటి పనులను అధికారులు పూర్తిచేశారు. ఈ లోగానే మెయింటెనెన్స్, ఇతర మెకానికల్ పనులు ముగిస్తామని తెలిపారు.



# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

### నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం

ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐప

ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోగల విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందని,నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు కు జాబితా కూడా సిద్ధం చేయడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.

## సీపీఎమ్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ సీపీఎమ్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఉదయం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూపుచ్చలపల్లి సుందరయ్య 1985 మే 19వ తేదీన తుదిశ్వాస విడిచారని ఆయన జీవించిన కాలమంతా సమాజానికి మార్గదర్శకంగా నిలిచారని నాటి కాలంలో రాజకీయాల్లో ఒక కొత్త మార్గాన్ని చూపారన్నారు. రాజకీయ నాయకుడంటే ఎలా ఉండాలో ఒక నమూనాగా నిలిచారని భారత దేశంలో దోపిడీ, అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్నారని అన్నారు. అందుకోసం తన యావజ్జీవితాన్ని అంకితం చేశారని అట్టడుగు వర్గాలైన వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారని తన జీవితకాలం మొత్తం పేద ప్రజల కార్మికుల హక్కుల కోసం పోరాడినటువంటి ఆయన ఉన్నటువంటి యావదాస్తిని పేదలకు పంచి ప్రజలే తమ కుటుంబ సభ్యులుగా భావించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో సుందరయ్య ఒకరని దేశ స్వతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని చెరసాలలను సైతం లెక్కచేయకుండా ప్రజల పక్షాన పోరాడినటువంటి సుందరయ్య కు జోహార్లు అర్పిస్తూ సుందరయ్య ఆశయాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బి సత్యం పసుల అంజయ్య ఈ దేవదానం,ఆర్ స్వాతి జి వెంకన్న, కరుణాకర్ కె శీను, భాష, దుర్గా నాయక్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష కేంద్రాలు దూర ప్రాంతాల్లో కేటాయించడం సరికాదు

**టెట్ పరీక్ష కేంద్రాలు దూర ప్రాంతాల్లో కేటాయించడం సరికాదు. సోంత జిల్లాలో పరీక్షా కేంద్రాలు కేటాయించాలి**

**నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నేత కాట్రావత్ హరి రాథోడ్**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) అప్లై చేసే సందర్భంలో సోంత జిల్లాలో సెంటర్లు కేటాయింపు కోసం ఆప్షన్లు ఇచ్చిన ఆన్ లైన్ పరీక్ష పేరుతో హైదరాబాద్ లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం సరికాదని,అభ్యర్థులు సోంత జిల్లాలో పరీక్ష కేంద్రాలు కేటాయించి అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నేత కాట్రావత్ హరి రాథోడ్ ప్రభుత్వాని కోరుతుంది.గతం కంటే పరీక్ష ఫీజును 400/- రూపాయలు నుండి 1000/- ఫీజులు పెంచిన ప్రభుత్వం సెంటర్లు దూరప్రాంతాలు కేటాయించడం వల్లన ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం సెంటర్లు కేటాయింపుపై పునారలోచణ చేయాలని ఆయన కోరారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు బొట్టు గణపతి (గణేష్)**



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

గత ప్రభుత్వఅరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడమే కాక, నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు బొట్టు గణపతి (గణేష్) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి సారథ్యంలో బచ్చన్నపేట మండలం నుండి తీన్మార్ మల్లన్నకు మెజార్టీ అందిస్తామని అన్నారు. వరంగల్-ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఓబిసి జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య బొట్టు అనిల్, క్రాంతి, నాని, అల్లాదుర్గం దుర్గేష్,పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు మంత్రి పదవి ఇవ్వాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్, రాహుల్ నాయక్**



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్, రాహుల్ నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పరిగి ప్రాంతం నుండి ప్రజల పక్షాన రాష్ట్ర అవతరణ కొరకు అహర్నిశలు కృషి చేశారు. పదవుల కొరకు కొంతమంది నాయకులు పార్టీలు మారిన, నమ్ముకున్న పార్టీని, ప్రజలను వదలకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, రైతు బాంధవుడు ప్రజల అభిమాన నాయకుడు పరిగి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రి మండలిలో చోటు కలిపించి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎందుకంటే పార్టీ కష్టకాలంలో ఉన్న రోజుల్లోనే వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉండి పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు అన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కొరకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి అహర్నిశలు కృషి చేశారు.ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో నాలుగు స్థానాలకు ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకునే విధంగా కష్టపడినారని పేర్కొన్నారు.జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలను అధిక మెజారిటీతో గెలిపించిన ఘనత కూడా రామ్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు.జిల్లా మరింతగా అభివృద్ధి చెందాలి, పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో టిఆర్ఆర్ కు మంత్రి వర్గంలో చోటు కలిపించాలి.కాబట్టి వికారాబాద్ జిల్లా తరపున కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకునేది ఒక్కటే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ తరుపున వారు డిమాండ్ చేశారు.

## రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణం..

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు. మోడీ ప్రధాని హోదాలో ఉండి మత విద్వేషాలను రెచ్చగొడు తున్నారన్నారు.స్వార్ధ రాజకీయాలకోసం మీరు దేశాన్ని ఎటు వైపు తీసుకపోవాలని అనుకుంటున్నారు మోడీ అన్నారు. ఆర్టీసీ బస్ లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మోడీ తప్పు పడుతున్నారన్నారు. మహిళల పట్ల మోడీకి ఉన్న వివక్షత అర్ధమౌతుందన్నారు. మోడీ ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాడన్నారు. దేశంలో బుల్ డోజర్ కల్చర్ ను తెచ్చింది బీజేపీ పార్టీ, కాంగ్రెస్ కాదన్నారు. ఫైజాబాద్ కోర్ట్ తీర్పు ను గౌరవించి 1989 లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. అయోధ్య రామ్ లాల్లో గేట్లు తెరిచాడన్నారు. రామ మందిరం అంకురార్పణ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. లేదంటే 20 ఏండ్ల ముందు నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు. అప్పుడు మోడీ ఎక్కడ ఉన్నాడన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. మత సామరస్యానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నారు. శ్రీ రాముణ్ణి రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నాడని తెలిపారు. న్యాయ స్థానం తీర్పును ఎవరైనా గౌరవించాలన్నారు. బీజేపీ న్యాయ స్థానం ఆసరాగా తీసుకుని నిర్మాణం చేసిందన్నారు.

## మన్యం ప్రజల ఆకలి తీరుస్తున్న లయన్ నీలి ప్రకాష్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 130 వ వారం కార్యక్రమంలో భాగంగా.హైదరాబాద్ వాస్తవ్యులు, కీర్తిశేషులు శ్రీ మన్నేపులి బ్రహ్మీజీ రావు గారి జ్ఞాపకార్ధం,వారి భార్య శ్రీమతి మన్నేపులి జయప్రద మరియు వారి కుటుంబ సభ్యులు అమెరికా నుంచి పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ విధంగా మన శుభకార్యాలను పేదలతో పంచుకుని, వారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, దొడ్డ ప్రభుదాస్, రమణారావు, మర్ల ప్రసాద్, కొమరవరపు రవి, భద్రం, అక్కినేని నెహ్రూ, సొల్లంగి నాగేశ్వరరావు, కోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# "ఫ్రీ బస్" ను హేళన చేయడం సరికాదు

## మోడీ మహిళలపై ఆడిపోసుకోవడం మంచిది కాదు
## బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు కుమ్మరి స్వామి




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్లమండల కేంద్రంలో బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు కుమ్మరి స్వామి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సమాకూర్చింది. ఈ ప్రయాణంపై దేశ ప్రధాని సహించకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఈ విషయంపై మోడీ తన స్థాయి దిగజారి మాట్లాడడం మానుకోవాలని అన్నారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల మెట్రోను ఇబ్బందుల్లో పడేస్తున్నారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయడం మోడీ ప్రధాని స్థాయిలో ఉండి జీర్ణించుకోలేక పోతున్నారని వాపోయారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని కొన్ని రాష్ట్రాలు ఉచిత ప్రయాణం కల్పించడంలో తప్పేముందని వారు ప్రశ్నించారు.వాస్తవానికి ఉచిత బస్సు ప్రయాణానికి మెట్రోకు ఎలాంటి సంబందం లేదని,మెట్రో సెక్టార్ ప్రయాణికులు వేరే ఉన్నారని వారు తెలిపారు.ఇప్పటికీ మెట్రో ప్రయాణంపై ఇంటర్వ్యూలు చేస్తే బోగీలు పెంచాలని సూచించారు.దాని గురించి ప్రస్తావించకుండా రాజకీయ లబ్ది కోసం ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు.దీనిని ఇంకా మరి కొన్ని రూట్లు, బస్సులు పెంచి ఇంకా సౌకర్యవంతంగా చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని స్పష్టం చేశారు.ఇక ప్రధాన మంత్రి మహిళలను ఆడిపోసుకోవడం బందు చేయాలని,ఉచితంగా బస్సు ఇచ్చినంత మాత్రాన ఏదో జరిగినట్లు మాట్లాడటం మంచిది కాదని హెద్దెవా చేశారు.ఇటువంటి చిన్నవాటిపై వ్యాఖ్యలు చేసి మీ స్థాయి దిగజార్చుకోవద్దని హెచ్చరించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మెట్రోను ఇబ్బందుల్లో పడేస్తున్నారని ఈ నిర్ణయంలో మెట్రో దాదాపు 50 శాతం ప్రయాణికులను కోల్పోతుందని అన్నారు.దీంతో భవిష్యత్తులో మెట్రో నిర్వహణ కష్టతరమయ్యే ప్రమాదం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ




ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట మే 19

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ ను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల నిర్మాణానికి మరియు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల ప్రెస్ క్లబ్ కమిటి అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య శాలువా కప్పి ప్రెస్ క్లబ్ షీల్డ్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గాడి పెల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంకణాలు సంతోష్ , గుంటి విద్యాసాగర్ ఐ జే యు కౌన్సిల్ సభ్యులు కొండం విద్యాసాగర్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ ,ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ హనుమకొండ జిల్లా కోశాధికారి పురుషోత్తం కమిటీ సభ్యులు ఓదేలు, గన్ను సంతోష్, రవి, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మండలంలోని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు అందరూ పాల్గొన్నారు

## దిగ్విజయంగా ముగిసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం విద్యార్థులకు జీవితకాలం ఉపయోగపడే విధంగా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో 145 మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణను ఏర్పాటు చేసిన చైర్మన్ డాక్టర్ డి.కుమార్.దిగ్విజయంగా ముగిసిన వేసవి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు.ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ-విద్యార్థులు మరియు పుర ప్రముఖులు ఎస్.కె.షాజహాన్ నీలి నందు , నీలి ప్రకాష్ , ప్రవీణ్ బాబు, తోటమల్ల రమణమూర్తి మరియు ఉపాధ్యాయ బృందం. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పేరుకుపోయిన మట్టి


### మట్టిని - నీటిని శుభ్రం చేయించాలనిమున్సిపల్ చైర్మన్, కమిషనర్ కు పట్టణ ప్రజల విజ్ఞప్తి.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని అంతర్గత రోడ్లమీదవర్షాలకారణంగా జోగులాంబ గద్వాల జిల్లాకేంద్రంలోనికృష్ణవేణి చౌక్ నుంచి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లే దారి, మరియు కృష్ణవేణి చౌక్ నుంచి నది అగ్రహారంకు వెళ్లేదారి,వర్షాలకారణంగామట్టిరోడ్డుపైకిచేరడం వలన,వర్షంబంధుఅయిన తర్వాత వర్షపు నీటి వలన రోడ్డుపైకి వచ్చిన మట్టివలనబైకులుమరియు పాదచారులుబురద మట్టికిఅదుపుతప్పిక్రింద పడుతున్నాయి. కావున మున్సిపల్చైర్మన్,మరియుమున్సిపల్, కమిషనర్, ఇట్టివిషయంపైచర్యలుచేపట్టివాహనదారులకు,పాదాచారులకుఎలాంటిఇబ్బందులుకలగకుండా నీటినిక్లియర్,చేసి మట్టిని రోడ్డుపై నుంచి తీసివేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న మర్లపాడు గ్రామానికి చెందిన శీలం వెంకటరెడ్డి 80 వ పుట్టిన రోజు వేడుక మరియు వారి మనుమడు పంచెల వేడుక కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసి చిన్నారిని ఆశీర్వదించారు. మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న పెసరమెల్లి రాణి, మల్లిఖార్జున్ రావు ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎర్రుపాలెం మండలం తక్కెల్లపాడు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి 7 వ వార్షికోత్సవ వేడుకకు హాజరై సంగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర మున్సిపాలిటీ లోని ఎస్సీ కాలనీ నందు కాలనీ పెద్దలు గద్ధల రూతయ్య ఇటీవలే అకాల మరణం పొందగా వారు దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమాల్లో యన్నం కోటేశ్వరరావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, కూరపాటి సునీల్, చిలకా రాజేంద్ర, గద్ధల కిరణ్, కిషోర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో ప్రమాద భరితంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

### విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే కంచె నిర్మాణం చేపట్టాలి రాపోతు అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కల్వకుర్తి నియోజకవర్గం



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

వెంకటాపూర్ గ్రామంలో గ్రామం నడిబొడ్డున ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ప్రమాద భరితంగా ఉంది. గ్రామ మెయిన్ రోడ్డు మీదనే ఉన్నటువంటి ఈ ట్రాన్స్ఫార్మర్ వలన వచ్చే వర్షాలకి మరియు చిన్న పిల్లలు వైర్లు పట్టుకునే విధంగా ప్రమాదకరంగా ఉందని అనిల్ గౌడ్ తెలిపారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు తక్షణమే స్పందించి చుట్టూ కంచె ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాలని తెలిపారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్




ప్రజాగొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

రెండు రోజుల క్రితం రొంపి మల్ల గ్రామంలో మృతి చెందిన ఒరిస్సాకు చెందిన ఆదివాసి కూలీ మృతదేహాన్ని బంధువులు ఎవరు లేకపోవడంతో ..మధిర రూరల్ పోలీసులు, ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ సహకారంతో మధిర శివాలయం స్మశానం వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ మృతదేహాలకు అంచక్రియలు నిర్వహిస్తూ ఎంతోమంది వృద్ధులు వికలాంగులకు తోడుగా ఉంటున్న ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం సేవలను పలువురు కొనియాడారు.

## కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచిలి సీతారామయ్య వర్ధంతి సభ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి, సిపిఎం భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన ఎలమంచిలి సీతారామయ్య 17వ వర్ధంతి సభను లక్ష్మీనగరంలోని యలమంచిలి సీతారామయ్య స్థూపం వద్ద ఆదివారం నిర్వహించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కారం పుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టుల ఉద్యమ నిర్మాణానికి పుచ్చలపల్లి సుందరయ్య ఎంతో కృషి చేశారని, వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. అదేవిధంగా కామ్రేడ్ సీతారామయ్య భద్రాచలం డివిజన్లో ముఖ్యంగా దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీ నిర్మాణం లో కీలక పాత్ర వహించారన్నారు, డివిజన్లో గిరిజనులు గిరిజనేతురులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించారన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం.చంద్రయ్య, సరియం.కోటేశ్వరావు, రైతు సంఘం నాయకులు బొల్లి.సూర్యచంద్రరావు , యలమంచి శ్రీనుబాబు ,కొడాలి. లోకేష్ ,బొల్లి సత్యనారాయణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ కుమ్మరికుంట.సాంబశివరావు, ఐద్వా నాయకులు కొరసా చిలకమ్మ, సరియం.రాజమ్మ, గుడ్ల రాంబాబు, సాయి రెడ్డి, తాళ్లూరి. ఆదినారాయణ, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఆర్గనైజర్ సెక్రెటరీ గా ఎన్నికైన పాతకట్ల



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దీనిపై చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ మన సమాజం లో ఎక్కడైనా మానవుల హక్కులు ఉల్లంఘన జరిగినట్లయితే మా ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ ప్రజలకు తోడుగా ఉండి వారి హక్కులను కాపాడటమే కాక ప్రజలకు ఒక రక్షణ కవచం లా పనిచేస్తుంది అని చెప్పారు.అదేవిధంగానేషనల్ చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో మీనాక్షి ఫంక్షన్ హాల్లో మన సంస్థ ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ సంస్థ సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్,కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షుడు సంపేట సుధాకర్,రెండు రాష్ట్రాల ఇంచార్జి గురూజీ సింగపూర్ శ్రీను,సెక్రెటరీ కుమ్మరి సంపత్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతకట్ల రవి,మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు విన్నకోట గోవర్ధన్,ములుగు జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్,సభ్యులు ఖాదర్ పాషా,మల్యాల నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులని విమర్శించే స్థాయి మల్లారెడ్డికి లేదు

### -నియోజకవర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల సర్వే నెంబర్ 82 /1/ ఈఈ లో నెలకొన్న భూ వివాదంపై బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి లు కాంగ్రెస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం రోజు కొంపల్లి లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి మల్లారెడ్డిది కాదని అధికారం లో ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యంగా ఎన్నో కబ్జాలకు పాల్పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, బేకు శ్రీను, సంజీవ్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి,ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సంతోష్ గుప్తా, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రాసిస్టు రాజ్యం స్థాపనకై దిగజారి మాట్లాడుతున్న ప్రధానమంత్రి మోడీ

## సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శ.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

వైరా పట్టణం అమరవీరుల నగర్ లో ప్రారంభమైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు ప్రారంభోపన్యాసం చేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ, బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు మూడోసారి అధికారంలోకి రావడానికి అడ్డమైన పద్ధతులలో, నీచంగా, దిగజారన పద్ధతులలో మాట్లాడటం దేశ ప్రజలకు అవమానకరమని అలాంటి ప్రధానమంత్రిని ప్రజలు ఓడించి తీరాలని లౌకిక ప్రజాస్వామిక దేశభక్తిగీత శక్తులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అజెండ్ల బిజెపి ఎన్ టి ఏ ప్రభుత్వంలో ప్రజలు పడరాన్ని బాధలు అనుభవించారని, ముఖ్యంగా మతోన్మాద హింస మారణకాండలో మణిపూర్ గుజరాత్ రాష్ట్రాలలో మతోన్మాద మారణకాండ కొనసాగించారని ముఖ్యంగా మైనార్టీలను దళితులను ఆదివాసులను లక్ష్యంగా చేసుకొని చంపేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు హేతువాదులైన దబోల్కర్,కలబుర్గి గౌరీ లంకేసు,అక్ లాక్, ఉ నాలో దళితులను హత్య చేయటం ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదని పౌర హక్కులకు తీవ్రమైన భంగం కలిగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ భారత దేశం లో ఉన్న పెట్టుబడిదారులైన కార్పొరేట్ వర్గాలు అదాని,అంబానీ, టాటా బిర్లాలకు జీతగాళ్లుగా మారే దేశాన్ని లూటీ చేశారని ప్రజలను కడుబేదులుగా మార్చారని పదేళ్ల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఊడబెరకటం దారుణమని ఆయన విమర్శించారు. విదేశాలలో దోచుకునే దాచుకున్న 75 లక్షల కోట్ల రూపాయల నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పౌరుని బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేయటం మోడీకే చెల్లుబాటు అయిందని ఆయన అన్నారు. రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన రిజర్వేషన్లను మారుస్తామని రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్బ లు పలుకుతూ అమిత్ షా మోడీ, దేశంలో ప్రజా వ్యతిరేకత పిలుపుకగానే మాట మార్చి నంగనాచి కబుర్లు మాట్లాడటం వారికే చెల్లుబాటు అవుతుంది అని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని మధ్యకాల కాలంలో నాటి రోజులలోకి ఎత్తేసాపోవడానికి మత ఛాందస శక్తులు ఆర్ఎస్ఎస్ బిజెపిలు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయని దేశంలో ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఓట్లని తమకు అధికారం రాబట్టుకోవటం కోసం ఆయుధాలుగా మలుచుకుంటున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం పౌరహక్కు లను కాపాడుకోవడం కోసం పేద ప్రజలందరూ కూడా ఐక్యమై బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులను ఓడించి తీ రాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఐ (యం ఎల్ ) మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు వైరా పట్టణం (అమర వీరులనగర్) లో జరిగినాయి .ఈ క్లాసులకు పార్టీ జిల్లా కార్యదర్శి




వర్గ సభ్యులు, వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి కె అర్జున్ రావు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా, పార్టీ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు పాల్గొని ప్రసంగించారు.పార్టీ కేంద్రకమిటీ నాయకులు కె జి రాంచందర్, పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య ప్రిన్సిపాల్గా వ్యవహారించారు.క్లాసులలో గతి తర్కం -భౌతికవా దం అంశాన్ని రవన్న మెమోరియల్ ట్రస్టు జిల్లా ట్రెజరర్ కామ్రేడ్ ఆళ్ల రామారావు బోధించారు. శ్రమ సరుకు పెట్టుబడి అంశాన్ని పార్టీ జాతీయ నాయకుల కేజీ రామచందర్ బోధించారు. ఈ క్లాసులలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు,జి.రామయ్య, ఆవుల అశోక్, బందెల వెంకయ్య,ఏ వెంకటరెడ్డి, ఆర్ శివలింగం,జిల్లా నాయకులు సిహెచ్ శిరోమణి,గోకినే పల్లి లలిత,టి ఝాన్సీ లక్ష్మి,కోలేటి నాగేశ్వరరావు, కే శ్రీనివాసు, గంటా శ్రీనివాసరావు, బి లాజర్, మలీదు నాగేశ్వరరావుపాల్గొన్నారు. పాశం అప్పారావు తడకమళ్ళ సీతారాములు, బండారు భద్రయ్య సీనియర్ నాయకులు వడ్డసత్యం, చింతల వెంకటేశ్వర్లు,మోదుగులాలమ్మ,నూణావత్ నీ ల, బంక మరియమ్మ,వైరా పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు వక్తలను వేదిక మీదిగా ఆహ్వానించారు.అమరవీరుల సంతాప తీర్మానాన్నికే అర్జున్ రావు ప్రవేశపెట్టారు.ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు.



# ప్రతిభ చాటిన దళిత బిడ్డలు....

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం, పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ ,కృష్ణవేణి, కూతురు గిద్దెల జోత్స్న, రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన మేడి ఆనంద్ శైలజ కూతురు మేడి అక్షయ దళిత బిడ్డలు పేరిణి నృత్య ప్రదర్శనలో ప్రతిభ చాటారు. చిన్నప్పటి నుండే నృత్యం అంటే ఇష్టం ఆ ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు మాస్టర్లు సంతోష్ కుమార్ ప్రకాష్ ల వద్ద శిక్షణను అందించారు. వారు చదువుతున్న పాఠశాల వేడుకలలో చాలాసార్లునృత్యాన్ని ,ప్రదర్శించారు తిరుపతి శిరిడి పలు దేవస్థానం వద్ద నృత్య ప్రతిభ చాటారు. శనివారం రోజున ఉప్పల్ లో గల శిల్ప కళా వేదికలో శ్రీ చంద్రకళ నిలయం వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన నృత్యాంజలి అనే ప్రదర్శనలో పాల్గొని తన నృత్య ప్రతిభా ప్రదర్శన చేసి అందరి మన్ననలు పొంది, బహుమతి గెలుచుకోవడం జరిగింది.ఈ నాటి తల్లి దండ్రులు పిల్లలను కేవలం చదువులకే కాకుండా, వారికి ఇష్టమైన కలల పట్ల కూడా సానుకూలంగా స్పందించి ప్రోత్సాహం అందిస్తే అందులో కూడా ప్రతిభ కనబరిచి మంచి పేరు సాధించవచ్చని బాలికలు నిరూపిస్తున్నారు. తల్లిదండ్రులకు, గురువుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## పుట్టు వెంట్రుకల మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/ నాగార్జునసాగర్ నియోజకవర్గం/తిరుమలగిరి

నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.శ్రీనివాస ఫంక్షన్ హాల్ తిరుమలగిరి నందుతిరుమలగిరి సాగర్ మండలం,రాజవరం గ్రామవాస్తవ్యులు.షేక్ నహీమ్ పాషా కూతురు జోయానిక్కత్ ల పుట్టు వెంట్రుకల మహోత్సవం కు హాజరై ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బి.వి రమణ రాజు,గర్కనెట్ తండా మాజీ సర్పంచ్ రంగా సాయ్ నాయక్,శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక/మోటకొండురూ మండలం

ఎరా ఒరేయ్ అంటూ పలకరించుకునే చిన్ననాటి దోస్తులంతా 20 సంవత్సరాల తరువాత ఒకే చోట కలుసుకున్నారు, వారి కలయికకు చాడ జిల్లా పరిషత్ హై స్కూల్ వేదిక అయింది. యాదాద్రి భువనగిరి భువనగిరి జిల్లా మోటకొండురూ మండలంలోని చాడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్న త పాటశాలలో 2003-2004 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాటశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదట పరిచయ కార్యక్రమంతో మొదలయిన కార్యక్రమం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు, పాటశాల మొత్తం తిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటు సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండి ప్రవీణ్, ఎండి అన్వర్, డి పాండు, ఎం మచ్చేంధర్, ఎం పాండు, బి మల్లేష్, పి కృష్ణ, పద్మ,మంజుల,తదితరులు పాల్గొన్నారు

## హాలియా మున్సిపాలిటీ లో ఉజీవ సువార్త స్వస్థత సభలు

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

అనుముల మండలం



నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్ నియోజకవర్గం,అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ సాయి ప్రతాప్ నగర్ లొ,పెయిత్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో,పాస్టర్:అజర్యా నాయక్ నిర్వహించిన, రెండు రోజుల ఉజ్జీవ సువార్త స్వస్థత సభలకు,ముఖ్య అతిధిగా, నల్గొండ నుండి ఆహ్వానిచబడిన రెవరెండ్:పి ఆర్ డేవిడ్.సిస్టర్ సైల్వియా డేవిడ్.ఈ సభకి హాజరై దైవ వర్తమానాన్ని అందించారు. అదేవిధంగా పెయిత్ బాప్టిస్ట్ చర్చి సభ్యులు,పరిసర ప్రాంత పాస్టర్స్ తదితర చర్చి విశ్వాసులు స్వస్థత ఉజ్జీవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రెవరెండ్: పి ఆర్ డేవిడ్ అందించిన దైవ వర్తమానాన్ని ఆలకించారు.

## చిన్నారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా సందీప్

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో యువ నాయకులు కరుణాకర్ రెడ్డి భార్గవి దంపతుల కూతురు యువక్షరెడ్డి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/ నాగార్జునసాగర్ నియోజకవర్గం/

నల్లగొండ జిల్లా: ఉషా గార్డెన్స్....తేల కంటి గూడెం నల్గొండ రోడ్డు నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం.తిరుమలగిరి సాగర్ మండలం, బోయగూడం గ్రామ పంచాయతీ కార్యదర్శి. సపావత్ సైదా నాయక్ కుమార్తె,కుమారుడు యొక్క నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటుమాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్,గ్రామ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు తెనాలి సాయిరాం రెడ్డి, పొదిల వెంకన్న యాదవ్,చల్ల కోటేష్ యాదవ్,బంగారి యాదవ్, మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్, హుడా కాలనీ నూతన కమిటీ ఎన్నిక

### అసోసియేషన్ అధ్యక్షులు గా కుమ్మరి బాలరాజ్.ఉప అధ్యక్షులు గా సయ్యద్ ఏకగ్రీవ ఎన్నిక

రాజేంద్ర నగర్ /మే 19(ప్రజా గొంతుక ,)



శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీ లో,సలహాదారులు,తీగల శివకుమార్ ముదిరాజ్, బునేటి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సమావేశం,అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమ్మరి బాలరాజ్.వాయిస్ ప్రెసిడెంట్ సయ్యద్ బాబా ,జనరల్ సెక్రటరీ మీసేవ



భాస్కర్ ,తీగల సాయి కుమార్ ముదిరాజ్జైంట్ సెక్రటరీ ,ఎండి సలీం జైంట్ సెక్రటేటీ, పోతుల శ్రీనివాస్ కార్యదర్శి జి శివరాజ్, ఎం డీ జానీ, గుర్రప్ప, అశోక్ యాదవ్ ముఖ్య అద్యక్షులు బండగొండ సత్యనారాయ ణ ,బునేటి రాజు గౌడ్ ,బొక్కా రాములు, జి వెంకటేష్ యాదవ్, ఎస్ భాస్కర్ రెడ్డి, చిర్ల సత్యనారాయణ, జి రవి కుమార్, బి. వెంకట్ పెద్దముక్కలరాజు, పోలే యాదయ్య. కాలనీవాసులు పాల్గొన్నారు

## చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు

### చేవెళ్ల గడ్డపై ఎగిరేది బీజేపీ జెండానే మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య

ప్రజాగొంతుక,చౌడాపూర్:



మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య ఆదివారం రోజు ఓ ప్రకటన లో మాట్లాడుతూ రెండు నెలలుగా చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బిజెపి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు,బిజెపి అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు. చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరబోతుంది,భారీ మెజారిటీతో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలవడం ఖాయమని,కృతజ్ఞతలు మరోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాబోతుంది.తెలంగాణ రాష్ట్రంలో కమలం వికసించనుంది అని అన్నారు.

## తిమ్మాపూర్ లో ఘనంగా గౌతమ బుద్ధుడి జయంతి వేడుకలు

### హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పాల్గొన్న కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్

కొత్తూరు మే 19 (ప్రజా గొంతుక )



కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో గల గౌతమ బుద్ధ ఆలయంలో డాక్టర్ బాలు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ హాజరై జయంతి ఉత్సవాలను ఘనంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచ శాంతి కోరి,సమాజంలో అసమానతలు కులాద్రోసి, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పిన మహనీయుడు, గౌతమ బుద్ధుడు, అలాంటి మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టా రాజ్యంగా చెరువులో మట్టి తవ్వకాలు...

## - అనుమతులు లేకుండా రాత్రి తవ్వకాలు







**ప్రజా గొంతుక ఓదెల :**
ఓదెల మండలంలో ప్రకృతి వనరుల విధ్వంసం యదేచ్చగా కొనసాగుతోంది. ఒకవైపు మానేరులో ఇసుక, మరొకవైపు చెరువులలో మట్టి అక్రమార్కులకు వరంగా మారింది. మండలంలోని అనేక గ్రామాలలోని చెరువుల నుండి జెసిబి యంత్రాలను ఉపయోగించి అక్రమార్కులు మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు.

గత పది రోజులుగా మండలంలోని కొమిర గ్రామంలో గల కొత్తచెరువు నుండి ఇష్టా రాజ్యంగా చెరువులో మట్టిని తవ్వి రాత్రి వేళలో తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అత్యధిక లోతులో జెసిబి యంత్రాలతో తవ్వుతూ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగా జెసిబి యంత్రాలతో త్రవ్వకాల కారణంగా చెరువులో అనేక చోట్ల 10 నుండి 15 ఫీట్ల లోతులో గోతులు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో ఈ గోతులలో నీరు నిండి భవిష్యత్తులో ఇవి ప్రజల పాలిట ప్రమాదాలుగా మారనున్నాయి.

చెరువులో ఏర్పడ్డ ఇలాంటి గోతుల వల్లనే గత సంవత్సరం జీలకుంట గ్రామంలో ఒక నిండు ప్రాణం బలయింది. ఒక రైతు తన ఎడ్ల బండి తో సహా చెరువులో ఏర్పడిన గోతిలో మునిగి మరణించారు. ప్రస్తుతం విచ్చలవిడిగా చెరువులో కొనసాగుతున్న అక్రమ తవ్వకాలు భవిష్యత్తులో రైతుల పాలిట యమపాషాలుగా మారనున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి గండి

చెరువులో పూడిక పేరుకపోతే, ఆ మేరకు మాత్రమే త్రవ్వకాలు జరిపి అవసరమైన వారికి ప్రభుత్వం సీనరేజి చార్జీలు కట్టించుకుని మట్టిని సరఫరా చేయాల్సి ఉండగా, ఇలాంటి నిబంధనలు ఏమీ పాటించకుండానే అక్రమార్కులు రాత్రిపూట యదేచ్చగా ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరిపి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సీనరేజి చార్జీలలో స్థానిక గ్రామ పంచాయతీలు తమకు రావలసిన వాటా కోల్పోతున్నాయి.

ఇట్టి విషయమై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. అక్రమార్కులు అందజేసే ముడుపుల కారణంగానే ఎవరిపైనా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని చెబుతున్నారు. అక్రమార్కులు అందజేసే ముడుపులలో ఎవరి వాటా ఎంత అని వారు చర్చించుకుంటున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరుతున్నారు. కళ్ళ ఎదుట లక్షలాది రూపాయల విలువ చేసే ప్రకృతి సంపద, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరలించుకు పోతుంటే, అధికారుల అలసత్వం వెనుక గల మతలబు ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## శివారు తండాలో గ్రామ ఉద్యోగస్తుల ఆర్థిక సాయం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-** శివారు తండాలోని మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ఆ తండలో యూత్, ఉద్యోగులందరు కలిసి ఆదుకునే కార్యక్రమం నిర్వహించుకుంటూ వస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిదాంట్లో తనవంతు భాగస్వామిగా ఉండి సేవకుడిగా పనిచేసి తన స్నేహితులతో కలిసి మెలిసి ఉండి పెద్దల పట్ల గౌరవ మర్యాదలు పొంది మృతి చెందిన వద్య లాలు వారి కుటుంబానికి రూపాయలు 31,000 మూప్పై ఒకటి వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆ కుటుంబానికి ఆ గ్రామ ఉద్యోగ సంఘ నాయకులు పి. మల్లేష్ నాయక్ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఇలాగే మన ఊరిలో ఎవరికి ఏ సమస్య వచ్చిన ప్రతి ఒక్కరికి తోడుగా ఉండాలని కోరుకుంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,ఉద్యోగస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...




**ప్రజా గొంతుక ఓదెల :**
ఓదెల మండలం కొలనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో 2001-2002 పదవ తరగతిలో బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించినారు 20 ఏళ్ల తర్వాత ఒకచోట చేరుకొని ఆనాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, మల్లారెడ్డి, స్వర్ణలత, పుష్పలీల, కృదాసి సారయ్య, మమ్మద్ కాలిక్, విద్యార్థులు, కొల్లూరి సురేష్, కారంగుల శ్రీనివాస్, గుండేటి మధు, పరిష శ్రీనివాస్, తోట నరేష్, మామిడి కుమార్, కొయ్యడ ప్రవీణ్, తుంగని తిరుపతి, తుంగానిశ్రీనివాస్, తోట సంతోష్ గ్యారవేణి రమేష్, గంట లక్ష్మణ్, పూర్వ విద్యార్థిలు తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాగొంతుక,చౌడాపూర్:**
చౌడాపూర్ మండలం మరికల్ గ్రామంలోని శివాలయం లో సోమవారం రోజున ఉదయం 8 గంటలకు పరమశివుడికి అభిషేకం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి జీవిత ప్రసాదాలు తీసుకోగలరని ఆలయ నిర్వాహకులు మాట్లాడడం జరిగింది.



## జిన్నారం వద్ద కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 19**
జిన్నారం వద్ద కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ శనివారం నాడు తనిఖీ చేశారు. వడ్లు రైతుల నుండి తీసుకునే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు, పలు రికార్డులను పరిశీలించారు, ఇటీవలే కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొంటామని, రైతులకు సూచించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రానికి ఇవ్వాలని 18 వరకు మాచరింగ్ రావాలని, అన్నారు. తేమశాతాన్ని 20, శాతం వరకు, ఉన్న ధాన్యాన్ని తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్కు రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, డియం, అధికారి, రైతులు, ఐకే పి, సిబ్బంది లత పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల సనాక సమావేశంలో ముఖ్య అతిథిగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 19**
ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు పనిచేశారని, భారీ మెజార్టీతో వెంకటరామిరెడ్డి విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లోను సత్తా చాటేందుకు శ్రేణులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు.

## ఇంటింటికీ వెళ్లి బేబీ కిట్లు అందించిన ఎం డి ఆర్ ఫౌండేషన్ మాధురి పృథ్వీరాజ్

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 19**




ఎం డి ఆర్ ఫౌండేషన్ ద్వారా పటాన్ చెరు పట్టణంలోని బాలింతలకు మదర్స్ డే రోజున బేబీ కిట్లను అందించిన విషయం తెలిసిందే. ఎండల తీవ్రత తో పాటు చంటి పిల్లలున్న తల్లులు పటాన్ చెరులోని కార్యాలయానికి రాలేకపోయినవారి ఇళ్ల వద్దకే వెళ్లి మంగళవారం కిట్లను పంపిణీ చేశారు. మాదిరి ప్రిథ్వీరాజ్ స్వయంగా వెళ్లి వీటిని అందించారు. తల్లీబిడ్డ క్షేమం కోరి ఈ కార్యక్రమం చేపట్టామని మాదిరి ప్రిథ్వీరాజ్ వివరించారు.





## కుల మతాలన్నీ సమానమే.

### తిమ్మాపూర్ లో గౌతమ బుద్ధ జయంతి ఉత్సవాలు. జడ్పీటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ.

**కొత్తూరు మే 19 (ప్రజా గొంతుక )**
కుల మతాలన్నీ సమానమే అని చాటిచెప్పిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త గౌతమ బుద్ధ అని జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. బౌద్ధ జయంతి సందర్భంగా ఆదివారం తిమ్మాపూర్ లో గల గౌతమ బుద్ధ ఆలయంలో డాక్టర్ బాలు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ... గౌతమ బుద్ధ ఆచారాలు ఆలోచనలు నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బౌద్ధ ధర్మాన్ని పాటిస్తూ మన పిల్లలని కూడా బుద్ధుడు చూపించిన సన్మార్గంలో నడిపించాలని సూచించారు. తమ చిన్న పిల్లలకు చదివే ముఖ్యం కాకూడదని ఆటపాటలతో పాటు అను న్నిత్యం ధ్యానం చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మనిషి యొక్క మానవత్వం లోనే భగవంతుడు ఉన్నాడని సాటి వ్యక్తి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నప్పుడే భగవంతుడితో సమానంగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బిజెపి నాయకులు అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మస్జీద్ కు లక్ష రూపాయల అందజేసిన కరుణాకర్ రావు



**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు**
మండలకేంద్రంలోని మస్జీదు వీకేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వెల్లపూడి కరుణాకర్రావు లక్ష రూపాయల విరాళాన్ని ఆదివారం మస్జీద్లో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులకు అందించారు. ఈ విరాళంలో మస్జీద్ ఇమామ్ మౌలానా క్వార్టర్ను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్రావు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా తన వంతుగా అన్ని మతాల ప్రార్థనామందిరాల నిర్మాణాలు, మౌలిక వసతులకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. కరుణాకర్రావును కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ సయ్యద్ మియా, మహమ్మద్ సత్తార్, సులేమాన్, రావులపాటి భాస్కర్, గుండెబోయిన కిరణ్, కట్టెబోయిన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చండి

### కాలి బిందెలతో రోడ్డు కెక్కిన కాలనీ ప్రజలు







**ప్రజగొంతుక మే 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**
ములకలపల్లి మండలం ముఖమామిడి పంచాయతీ మోగరాలగుప్ప గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీలో గత నెల రోజుల నుండి నీటి ఎద్దడి సమస్య తో అవస్థలు పడుతున్న ప్రజలు.కాలనీలో నీటి సమస్య తలెత్తడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న వైనం.బోర్ నుండి నీరు రాకపోవడంతో,కాలనీ లో మిషన్ భగీరథ పైప్ లైన్ కలెక్షన్ లేకపోవడం.పంచాయతీ ట్యాంకర్ తో ఒక పూట నీళ్లు పోస్తే మరల పోయట్లేదు అని.పంచాయతీ ట్యాంకర్ తో గత వారం రోజుల నుండి నీళ్ళు రోజుకు ఒకసారే ఉదయం పోస్తే సాయంత్రం పోయట్లేదు అని వాపోతున్నారు.కాలనీ ప్రజలకు పంచాయతీ ట్యాంకర్ తో తెచ్చిన నీళ్లు సరిపోవట్లేదని మండిపడుతున్నరు.మిషన్ భగీరథ పైప్ లైన్ కలెక్షన్ ఇచ్చి నీటి ఎద్దడి సమస్య తీర్చాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.ఈ కాలనీలో ఇరవై అయిదు కుటుంబాలు నివసిస్తున్నారని నీటి సమస్య కొరకు అధికారులను కలిసిన ఎలక్షన్ కోడ్ ఉందని కొట్టిపారేస్తున్నారని కొత్త బోర్ నిర్మాణానికి నిధులు లేవని చెప్పడంతో మండిపడుతున్న కాలనీవాసులు.ఇప్పటికైనా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.స్పందించి కాలనీ నీటి ఎద్దటి సమస్య తీర్చగలరని కోరుకుంటున్న కాలనీ ప్రజలు పోట్టా రమేష్,ఇర్ప వీరభద్రం,మడకం వినోద్,గుండి చిన్నబాబు, కొరశ రాధ,కొరస రాంబాబు దుర్గ, కోర్సా సుజాత, ఇర్పా కోసల్య,బైట వెంకటేష్, కోరస రాధ స్వయం కృష్ణకుమారి,సర్వేశ్ రావు గద్దం వినోద్ తదితర కాలనీ వాసులు

# నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇటుక బట్టీల వ్యాపారం



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) మే 19/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం, జూబ్లీ పురం ప్రభుత్వ స్థలాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు అవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలు పూరిళ్లు వేసుకుంటే ప్రతాపం చూపే అధికారులు ఇటుక బట్టీల వ్యవహారంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటి వెనుక రాజకీయనాయకుల అండదండలు ఉండడమే దీనికి కారణమనే విమర్శలున్నాయి. లక్ష్మీదేవి పల్లి మండలం జూబ్లీ పురం లో . ప్రధాన రహదారి సమీపంలో గల చెరువులు ఉన్న మట్టిని రాత్రికి రాత్రి సుహా చేసి అక్కడి కాలనీ వాసులకు కంటి నిండా నిద్ర లేకుండా రాత్రంతా ట్రాక్టర్ల శబ్దం మరో ప్రక్క ఇటుకల తయారీతో తయారి తో వచ్చే పొగతో కాలనీవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్న మాకేం కాదులే అన్నట్లు ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా వీటిని నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు.


## నిబంధనలు గాలికి.

.

వ్యవసాయ భూములతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూముల్లో వ్యవసాయేతర పనులకు వినియోగిస్తున్నందుకు నాలా సుంకాన్ని రెవెన్యూకి చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవానికి వీటిని ఏర్పాటు చేయాలంటే కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి, భూగర్భ గనులు, రెవెన్యూ, భూగర్భ జల వనరుల శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలి. అయితే ఎలాంటి అనుమతులు లేకుండానే మండలంలోని పలు గ్రామాల్లో సుమారు పదుల సంఖ్యలో బట్టీలు నిర్వహిస్తున్నారు . వాల్టాచట్టాన్ని అతిక్రమిస్తూ ప్రభుత్వ స్థలాలు, అటవీ ప్రాంతం, చెరువుల నుంచి ఇటుకకు కావాల్సిన మట్టిని నిర్వా హకులు అక్రమంగా తరలిస్తున్నట్టు తెలిసింది

## .ప్రభుత్వ ఆదాయానికి గండి

అక్రమంగా మట్టిని తరలించి ఇటుకల తయారీకి వినియోగించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. లక్ష ఇటుకలు తయారు చేస్తే సుమారు రూ.
వేల వరకు రాయల్టీ కింద చెల్లించాలని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కానీ ఇటు బట్టీల నిర్వాహకులు చెల్లించడం లేదని అధికారులు అంటున్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహించే ఇటుక బట్టీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియెజకవర్గం తిరుమలగిరి మండలం, సిల్గాపురంగ్రామానికి చెందిన పిట్టల సత్యనారాయణ-సునిత చిన్నారులు చి"రమ్యశ్రీ - హరీష్ కుమార్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో వారితో పాటు సీనియర్ నాయకులు కమ్మంపాటి శ్రీను, కమ్మంపాటి యల్లయ్య, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనువాస్ యాదవ్, కొత్తపల్లి ప్రసాద్ ముదిరాజ్, వల్ల%శీ%దాస్ శ్రావణ్ కుమార్ గౌడ్,కమ్మంపాటి ఉపే%శీ%దర్, కమ్మంపాటి యల్లయ్య, మన్నెం కోటి, రావుల రాంబాబు, గంగుల అంజి యాదవ్, శేఖర్ గౌడ్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి





ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/మిర్యాలగూడ/ శెట్టిపాలెం/

ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 39 వర్ధంతి సందర్భంగా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో మేడే జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన. రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి మాడుగులపల్లి మండల కార్యదర్శి రో%శీ%డ్డి శ్రీనివాస్. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక. వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు. సుకన్య. మండల సిపిఎం పార్టీ నాయకులు కోడి రెక్క వెంకన్న వెంకన్న వడ్డగాని సైదులు. మహిళలు పాల్గొనడం జరిగింది

# చిన్నారిని ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్





ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం /తిరుమలగిరి

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం శ్రీనివాస ఫంక్షన్ హాల్ తిరుమలగిరి నందు..... తిరుమలగిరి సాగర్ మండలం,రాజవరం గ్రామ వాస్తవ్యులు, మైనార్టీ నాయకులుషేక్ నహీమ్ పాషా గారి కూతురు జోయానిక్కత్ ల పుట్టు వెంట్రుకల మహోత్సవం కు హాజరై ఆశీర్వదించిన.ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్వారితో పాటు సాగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆర్ కే గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనువాస్ యాదవ్, తిరుమల్, గంగుల అంజి యాదవ్, మేకల శివ,వెంకట్ రెడ్డి, మన్నెం కోటి, రావుల రాంబాబు, శేఖర్ గౌడ్, షేక్ సలీం, వెంకన్న ముదిరాజ్, పెద్దలు ,యువత తదితరులు పాల్గొన్నారు



# ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగేల దుర్గాప్రసాద్ మహారాజునీ గెలిపించండి

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణ కేంద్రంలో తేదీ:19-05-2024న: వరంగల్, ఖమ్మం, నల్గొండ,ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహరాజ్ సీరియల్ నెంబర్ 11పైన మీ యొక్క అమూల్యమైన ఓటు మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదే విధముగా,22/05/2024 వతేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలోఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా జరగబోయే బైక్ ర్యాలీకి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరుగుతుంది కావున విద్యా వంతులు,మేదావులు,నాయకులు,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి సైదయ్య జగన్ పిలుపునిచ్చారు కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, పార్టీల అభ్యర్థులు కేవలం నామ మాత్రమే,కానీ వారు పార్టీలకు, విద్యావంతులకు, మధ్య బానిసలుగా మధ్యవర్తులుగా ఉంటారు, కానీ, మన సమస్యల పరిష్కారం కోరకు ఏ రోజు కూడా పెద్దల సభలో చర్చించిన దాఖలాలు లేవు, కావున ,బీసీ, ఎస్సీ ,ఎస్టీల, అభ్యర్థి ధర్మసమాజ్ పార్టీ బలపరిచిన దుర్గాప్రసాద్ మహారాజు కి మీ ఓటు వేసి గెలిపించాలి ఎందుకంటే భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ఈ మూడు పార్టీలు పనిచేస్తున్నాయి భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి మన అభ్యర్థి గత 13 సంవత్సరాలుగా విద్యా వంతులను చైతన్యం చేస్తూ విద్యా, వైద్యం, ఉపాధి అంశాల పైన పోరాడుతూ ,మరి ప్రజల సమస్యలు ,విద్యావంతుల సమస్యలు, తెలిసినటువంటి వారు కావున మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్11 పైన వేసి దుర్గాప్రసాద్ మహారాజు ని గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో అనుముల మండల కన్వీనర్ రవి మహారాజ్, నిడమనూరు మండల కన్వీనర్ జిల్లా రమేష్ మహారాజ్, గుర్రంపోడు మండల కన్వీనర్ మహేష్ మహారాజ్, తిరుమలగిరి ఇంచార్జ్ గోవర్ధన్, నాగరాజ్ , రమేష్, శంకర్, కొండల్, లక్ష్మణ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# అలంపూర్ సబ్-డివిజన్, విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి....

### నాణ్యమైన,నిరంతరాయ,విద్యుత్,సరఫరా కొనసాగింపు కొరకు..
### విద్యుత్,సరఫరాలోఅంతరాయం....
### విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అల్లంపూర్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలో నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు మే 20.2024సోమవారంన ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30వరకు33కె.వి శాంతినగర్-1ఫీడరు మరియు 11 కె.వి బొంకూర్ ఫీడరుపరిధిలో ప్రతివర్షాకాలఋతుపవనాలకు ముందస్తుగాచేపట్టే మరమ్మత్తు పనుల్లో భాగంగా(ఒరిగిన)విద్యుత్ స్థంబాలనుసరిచేయు పనులు మరియు (మిడిల్ పోల్స్) ఎత్తే పనులు అలాగే లైన్లను తాకేచెట్లకొమ్మలనుతొలగించే పనులు చేయటం జరుగుతుందనీఅందువలన పై తెలిపిన తేదీ సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.అలాగే అదేసమయంలో ట్రాన్సుకోవారుమానవపాడ్ రైల్వే సబ్-స్టేషన్ కు కొత్త లైన్ల ఏర్పాటు పనులుచేయడంతలపెట్టినందున 33కె.విశాంతినగర్-1ఫీడర్ పరిధిలోని రామాపురం,చాగాపురమ్, పెద్ద తాండ్రపాడు సబ్ -స్టేషన్లకు మరియు 11 కె.వి బొంకూర్ ఫీడరు పరిధిలోనిబొంకూర్,గ్రామానికి ఉదయం 10:30 గంటలనుంచిమధ్యాహ్నం 12:30 గంటల వరకువిద్యుత్,సరఫరాలోఅంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడి ఈ తెలియజేశారు.కావునవిద్యుత్,వినియోగదారులు,ప్రజలువిద్యుత్ శాఖ అధికారులకు సహకరించగలరనీ ఆయన తెలియజేశారు.

# గ్రామపంచాయతీ ఆస్తుల తనిఖీ చేపట్టాలి

## సందీప్ కుమార్ సుల్తానియా పంచాయతీ అధికారులను ఆదేశించారు



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 19

రాబోయే 10 రోజుల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆస్తుల తనిఖీ చేపట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పంచాయతీ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా పంచాయతీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, గ్రామస్థాయి ఆస్తుల నిర్వహణ స్థితిపై సమీక్షించారు. డంప్‌యార్డ్, వైకుంఠధామం, నర్సరీ, మొకల పెంపకం, ప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, తడి, పొడి చెత్త సేకరణ తదితర పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై వారు ఆరా తీశారు. ములకపాడు సబ్ స్టేషన్ ను సందర్శించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విద్యుత్ స్తంభాలు, నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, గ్రామాలలో విద్యుత్ పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రానున్న వర్షాకాలంలో గ్రామాల్లోని మెయిన్ లైన్ లకు అడ్డంగా ఉండే చెట్లను తొలగించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండలంలో ఇటీవల కాలంలో మరణించిన మృతుల కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వీరమాచినేని వినీల్, కనుబుద్ది దేవా,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కాల్వ రాజయ్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల జిల్లా / నస్పూర్

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలో ఆదివారం రోజున కృష్ణ కాలనీలో ఆటో యూనియన్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. కమిటీ సభ్యుల సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా కాల్వ రాజయ్య ఎన్నిక ద్వారా ఎన్నిక కావడం జరిగింది. కృష్ణ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు రాగిడి రాజు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో భద్రం తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోగే సమ్మయ్య, కోశాధికారి బొబ్బల కుమార్, ఉపాధ్యక్షులు సదానందం, వెంకటేష్ సహాయ కార్యదర్శి గుడికందుల శివ, ప్రధాన కార్యదర్శి రహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అదిమహా విష్ణువు దేవాలయంలో ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆదిమహా విష్ణువు దేవాలయంలో ఏకాదశి సందర్భంగా స్వామివారి అభిషేకం మరియు సుదర్శన నారసింహా హెూమం నిర్వహించారు. ప్రతినెల ప్రతి ఏకాదశికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములో వివిధ గ్రామాల నుండి చాలా మంది భక్తులు పాల్గొన్నారు.కోరిన కోరికలు నెరవేరుతాయనే నమ్మకంతో చాలా మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు.కోరిన కోరికలు నెరవేరిన తరువాత వచ్చి మొక్కిన మొక్కులను తీర్చుకుంటున్నారని,.స్వామివారు దశావతారాలలో దర్శనం ఇస్తారని ఒక్కసారన్న వచ్చి స్వామివారిని దర్శించుకొవాలని చాలా మంది భక్తులు వస్తుంటారు.తెలంగాణాలో ఉన్న ఏకైక విష్ణువు దేవాలయం ఇక్కడనే ఉన్నదని దేవాలయం వారు తెలియజేశారు.



# ప్రభుత్వ బడులకు రెసిడెన్షియల్ వసతులు

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మే 19:-

మండల పరిధిలోని పెద్దదగడ్డ, పెద్ద మారుర్ గ్రామాలలోని ప్రభుత్వ బడులను ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు స్వయంగా సందర్శించి పరిశీలిస్తు పాఠశాలలో ఉన్న సమస్యలను,ప్రస్తుత సదుపాయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ రూపురేఖలు మార్చి రెసిడెన్షియల్ స్థాయిలో వసతులు కల్పిస్తామని పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించేందుకు ప్రయత్నం చేస్తామని దానిలో భాగంగా మొదటగా నియోజకవర్గంలో పెద్ద దగడ, పెద్ద మారుర్,సింగోటం గ్రామాలలోని పాఠశాలను ఎంపిక చేశామని మా స్వగ్రామమైన పెద్ద దగడ గ్రామంలోని పాఠశాల నుండి ఈ బృహత్తకరమైన కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని,ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులకు ప్లే గ్రౌండ్ చేసి విద్యార్థులకు క్రీడలతో కూడిన విద్యతో పాటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటూ కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభిస్తామని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తూ ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలలో వాలంటీర్లు నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అధునాతన టాయిలెట్ల నిర్మాణం చేపడతామని, పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ సమయం కేటాయించేందుకు ఏర్పాట్లు చేసి వారికి ఉదయం పాఠశాలలో అల్పాహారం సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు.ప్రజలు తమ సంపాదనలో అధిక శాతం విద్యకు,ఆరోగ్యం వైపు ఖర్చు చేస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలు అందించే విద్యకు సమతూకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆ స్థాయి విద్యకల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఇందుకోసం స్వచ్ఛందసంస్థలతో పాటు ఎన్నారైల సహకారం కూడా తీసుకుంటామని మంత్రి అన్నారు.అనంతరం పాఠశాలలో సంబంధిత అధికారులు పాఠశాలలో తక్షణమే తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి జూన్ 12 నాటికి ఎంపిక చేసిన పాఠశాలలో పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మ తేజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,కొత్త కళ్యాణ్ రావు, చిదంబ రెడ్డి,కృష్ణ ప్రసాద్ యాదవ్,ఇదన్న,సురేందర్ సింగ్,రంజిత్,బీచుపల్లి తదితర నాయకులు పాల్గొన్నారు.






## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్దంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

కామ్రేడ్ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్యగారి 39వ వర్దంతి మున్సిపల్ కమిటీ చౌటుప్పల్ వారి అద్వార్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గంగాదేవి సైదులు,బండారు నరసింహా మాట్లాడుతూ అమరజీవ భౌతికంగా మన ముందు లేకున్న పేదవర్గాల కోసం జీవితాంతం తనకు ఉనటువంటి భూమి పంఛివేసి కార్మికులు రైతులు ఎదురుకున్నటువంటి సమస్యల మీద సమరశీల పోరాటాలు నిర్వహించి దేశవ్యాప్తతంగా అనేక శాఖలు నిర్మాణం చేసారు మొదట భారతదేశ కార్యదర్శిగా పనిచే శారు. మూడుసార్లు ఎమెల్యేగా, యంపి. గా సైకిల్ పై పార్లమెంట్ కు వెళ్ళారు. పార్లమెంట్కు సైకిల్ పై పైలు కట్టుకొని వెళ్ళేవారని అటువంటి మాహాత్ముడు తన స్వగ్రామంలో వ్యవసాయ కూలీలకు సరియైన కూలీ ఇవ్వాలని తన సొంత ఇంటి నుండే పోరాడి గ్రామంలో సంఘం పెట్టి ధేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం ఛేసినటువంటి ఘనత సుందరయ్య కు దక్కినదని వారన్నారు. ఈకార్యక్రమంలో సిపియం మున్సీపల్ కార్యదర్శి వర్గ సభ్యులు దండఅరుణ్ కుమార్, సీపీఎం ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, మున్సిపల్ కమిటి సభ్యులు గోసిక కరుణాకర్, బత్తులదాసు, ఉష్కాగుల శ్రీనివాస్, రమేశ్, ఎర్ర భూషయ్య, సప్పీడి శ్రీనివాస్ రెడ్డి,శివకుమార్, లక్ష్మయ్య,నరసింహా యాదయ్య, యుగందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి పచ్చి రొట్ట ఎరువులు...

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని రైతులకు వానాకాలం కు గాను పచ్చి రొట్టె ఎరువులు అయిన జిలుగ విత్తనాలు ప్రస్తుతం డిసిఎంఎస్ చెరువుకట్ట ఓదెల నందు167 బస్తాలు అందుబాటులో ఉన్నాయని తర్వాత రెండు మూడు రోజులలో కనగర్తి అగ్రోస్, మరియు డిసిఎంఎస్ పోత్కపల్లి కి వస్తాయని,ఒక బస్తా పూర్తి ధర 2790 రూపాయలు, సబ్సిడీ 1674 రూపాయలు మరియు రైతు చెల్లించవలసిన మొత్తం 1116 రూపాయలు అని కావలసిన రైతులు మీ పట్టాదారు పాసుపుస్తకాలు మరియు ఆధార్ కార్డు తీసుకొని ఓదెల చెరువు కట్ట డిసిఎంఎస్ నందు సంప్రదించగలరని 30 కేజీలు బస్తా 2.20 ఎకరాలు కు సరిపోవును అని కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యసాయాధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నకిలీ విత్తన మాఫియా.. రైతులకు రక్షణగా ప్రభుత్వం చర్యలు

## వాహనాదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని, కాల్వ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించిన సుల్తానాబాద్ పోలీసులు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ అధికారుల ఆదేశానుసారం రోజువారి కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని వారు తెలిపారు. వాహనాలు నడిపేవారు వాటికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణాన్ని చేయాలని, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, రమేష్ ,అలీ, సంపత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఆదివారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భారత సేవ సహకార ఫోరం ఆధ్వర్యములో బిటి పత్తి విత్తనాల వాడకం మరియు సేంద్రియ ఎరువులు వాడకం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడము జరిగింది ఈ కార్యక్రమములో బీఎస్ఎస్ఎఫ్ ప్రిసిడింగ్ కౌన్సిల్ మెంబర్ బొబ్బిళ్ల మురళి అధ్యక్షత నిర్వహించడం జరిగింది కార్యక్రమములో బిఎస్ఎస్ఎఫ్ వ్యవసాయ నిపుణులు డా,,పురుషోత్తంశర్మ బిటి విత్తనాల వాడకం సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించడం పై అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం కోల్పోతూ పంట దిగుబడులను కూడా రైతులు కోల్పోతున్నారు సేంద్రియ విధానం ద్వారా సాగు చేయడం వల్ల పెట్టుబడుల ఖర్చు తగించి భూసారని పెంచుకోవచ్చని తెలియజేశారు.కార్యక్రమ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులనుద్దేశించి ప్రసగించి బిఎస్ఎఫ చైర్మన్ శ్రీ బసవరాజు చైర్మన్ మాట్లాడుతూ బీఎస్ఎస్ఎఫ్ సంస్థ ద్వారా రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న రాయితీల సమాచారాన్ని పండిన పంటని నిలువజేసుకునే గిడ్డంగుల నిర్మాణానికి,రైతులు పడించిన పంటలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో సంస్థ సహాయ సహకారాలు ఉంటాయని రైతుల ఆత్మహత్యలను పూర్తిగా విచారించే దిశలో రైతు కుటుంబానికి ఆసరాగా నిలబడుతుందని తెలియజేశారు.రైతులను పత్తి విత్తనాలు రైతు ఉత్పత్తి దరల కంపనిల ద్వారా అందించే విధంగా (10శాతం) రాయితితో అందించే కార్యక్రమంప్రారంభించామని తెలియజేశారు ఈ కార్యక్రమములో రైతులనుద్దేశించి పురపాలక చైర్మన్ వెన్ రెడ్డిరాజు మాట్లాడుతూ రైతుసోదరులకు మంచి కార్యక్రమాన్ని తీసుకున్న బీఎస్ఎస్ఎఫ్ సంస్థ బసవ రాజు శ్రీనివాస్. అభినందనీయులని తెలియజేశారు రైతులు ఈ సేవ కార్యక్రమాన్నిఉపయోగించుకొని లాబపడుతారని ఆశిస్తున్నానని తెలియజేశారు, కార్యక్రమములోఆరుమండలాల రైతు సోదరులు పాల్గొన్న స్థానిక రైతు నాయకులు బీఎస్ఎస్ఎఫ్ సంస్థ పిసిఎం పవన్ పిఎన్ సిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, బద్దం పాండురెడ్డి,కంచరకుంట్ల వెంకటరెడ్డి బిమడి మల్లరెడ్డి, అత్తపురం నరేందర్రెడ్డి,బత్తుల శంకర్, డిల్లి శేఖర్ రెడ్డి బీఎస్ఎస్ఎఫ్ప్రదానకార్య ,సుధాకర్ శర్మ,రంజాన్,రమేశ్, రఘునందన్ రెడ్డి, బి. ఎన్ రెడ్డి, తోర్పునూరి బాబుగౌడ్,చింతల వెంకట్ రెడ్డి తదితరరైతులు పాల్గొన్నారు విగేశ్వర ఆగ్రిటెక్ కంపని ప్రతినిధి ఎడి కుమార్, కేజిఎన్ అగ్రిటెక్ యజమాని మొయినొద్దిన్ ల కూడ పాల్గొనడం జరిగింది



హైదరాబాద్,

ఖరీఫ్ సీజన్ సమీపించిన నేపథ్యంలో నకిలీ విత్తన మాఫియా మరోసారి పడగవిప్పింది. ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. వ్యవసాయశాఖ, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏటా నకిలీ విత్తన మాఫియా బారిన పడి రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతూనే ఉన్నారు.

పుడమిని నమ్ముకుని సేద్యం చేసే అన్నదాతలను ఏటా కల్తీ, నకిలీ విత్తనాలు నష్టాలకు గురిచేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం మరో 15 రోజుల్లో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలతో అక్రమార్కులు గ్రామాల్లో తిష్ట వేసినట్లు రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

ఏటా ఖరీఫ్ సీజన్‌లో పెద్ద ఎత్తున నకిలీ పత్తి, వరి తదితర విత్తనాలు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్, గుంటూరు, కర్ణాటక నుంచి రాష్ట్రంలోకి డంప్ అవుతున్నాయి. అక్రమార్కులు భారీ దిగుబడి ఆశచూపి రైతులకు యథేచ్ఛగా నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు.

ప్రధానంగా పొరుగు రాష్ట్రాలతో రాష్ట్రాన్న అనుసంధానం చేసే జాతీయ రహదారులకు చేరువలో ఉన్న పట్టణాలు, గ్రామాలు నకిలీ విత్తనాల డంప్‌లకు కేంద్రాలుగా మారుతున్నాయి. సరుకు రవాణా వాహనాల్లో గుట్టు చప్పుడు కాకుండానకిలీ విత్తనాలు తెలంగాణలో పెద్ద ఎత్తున వచ్చిపడుతున్నాయన్న ఆందోళన వ్యవసాయ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఏటా ఖరీఫ్‌లో తెలంగాణలో ప్రధానంగా వరి, పత్తి, కంది, సోయా, మొక్కజొన్న తదితర పంటలు పెద్ద ఎత్తున సాగవుతుంటాయి. ఇందులో ఒక్క వరి పంటే కనీసం 60లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఇక పత్తి కనీసం 40లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఒక్క ఎకరా పత్తి సాగుకు 900 గ్రాముల విత్తనాలు కావాల్సి ఉంటుంది.

గింజలు విత్తాక మొలవని చోట పోగుంటలను కలుపుకుని ప్రతీ ఎకరాకు కిలో విత్తనాలు అవసమవుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఒక్క పత్తి విత్తనాలే దాదాపు 45లక్షల కిలోల మేర అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా చీడల దాడిని తట్టుకుని బీటీ రకం పత్తి తెలంగాణలోని రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు.

అయితే బీటీ-2 రకం పత్తి విత్తనాలను రైతులకు అందించాల్సి ఉండగా నకిలీ విత్తన మాఫియా నిషేధించిన బీటీ-3 పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతోంది. అయితే ప్రభుత్వం నిషేధించినా బీటీ-3 పత్తి సాగుతో చీడపీడలు ఆశించవని రైతులను నకిలీ విత్తన మాఫియా మభ్యపెడుతోంది.

దీంతో రూ.864కు వచ్చే సాధారణ బీటీ-2 రకం పత్తి విత్తనాలకు బదులు రూ.1500కు వచ్చే బీటీ-3 పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. తీరా సాగు చేశాక బీటీ-3 విత్తనాలతో పంట దిగుబడిసరిగా రాకపోవడంతోపాటు ఆ విత్తనాల విష ప్రభావంతో రైతులు క్యాన్సర్ బారిన పడుతున్నారన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ టీంల ఏర్పాటు

%మరో పది రోజుల్లో వానాకాలం సాగు ముమ్మరం కానుండడంతో గత అనుభవాల నేపథ్యంలో నకిలీ విత్తనాల సమస్యను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను రంగంలోకి దింపింది. నకిలీ విత్తనాలను అమ్మినవారిపై పీడీ యాక్టు కేసులు పెట్టేందుకు సిద్ధమైంది.

ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏటా నకిలీ పత్తి, సోయా,మొక్కజొన్న విత్తనాలను రైతులకు అంటగడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఈ విషయంలో రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటయ్యాయి. ఈ టాస్క్‌ఫోర్స్ లోజిల్లా వ్యవసాయశాఖ అధికారితోపాటు తెలంగాణ సీడ్ అధికారి, ఇద్దరు ఏవోలు, పోలీసుశాఖ అధికారి ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ వానాకాలంలోనైనా నకిలీ విత్తన మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందా..? అన్నది వేచి చూడాలి.

## నేటి తరానికి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం...



ప్రజా గొంతుక పెద్దపల్లి :

కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించిన సిపెల్లి రవీందర్ ఏరియా కార్యదర్శిఅనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు జి జ్యోతి,కల్లెపల్లి అశోక్ లు మాట్లాడుతూ,, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ప్రాముఖ్యుడు కుల వ్యవస్థను, మరియు పెత్తందారులకు వ్యతిరేకంగా అనునిత్యం ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య దేశంకోసం1930లో తన 17వ యేట ఉన్నత విద్య రోజుల్లోనే స్వాతంత్రోద్యమలో పాల్గొన్నాడు, సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శన లోను, ఉప్పు సత్యాగ్రహంలోను సహాయనిరాకరణఉద్యమంలో పాల్గొని కారాగర శిక్షను అనుభవించిన నాయకుడు దేశ ప్రజల కొరకు తనకు సంతానం కలిగితే ప్రజా పోరాటాలకు ఎక్కడ దూరం కావలసి వస్తుందో అని సంతానాన్ని కూడా దూరం చేసుకున్న, గొప్పదంపతులు, పుచ్చలపల్లి సుందరయ్య, లీలాహ్, దేశంలో అణగారిన వర్గాల కొరకు, పెట్టుబడిదారుల కు వ్యతిరేకంగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ పేద ప్రజల కోసం సొంత భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన నాయకుడు మరియు పార్లమెంటుకు కూడా సైకిల్ పై వెళ్లిన నిరంబండమైన నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరం పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్, జిల్లాల ప్రశాంత్ మొదుంపల్లి శ్రవణ్ కుమ్మరి నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నబిడ్డకే ఉరేశారు.. మతిస్థిమితంలేదని కూతురిని హతమార్చిన తల్లిదండ్రులు

**మతిస్థిమితంలేదని హతమార్చిన తల్లిదండ్రులు**

**ఈనెల 14న సిరిసిల్ల జిల్లా నేరళ్లలో ఘటన**

**ఆలస్యంగా వెలుగులోకి**

**సిరిసిల్ల రూరల్, మే 19:** ఏడేండ్లుగా మానసిక రుగ్మతతో బాధపడుతున్న కూతురికి లక్షలు వెచ్చించి దవాఖానల్లో చికిత్స చేయించారు. ఇంతలో వ్యాధి కొంతమేర నయంకావడంతో పెండ్లి చేశారు. నెల కిందట వ్యాధి తిరగబెట్టి భర్త, కొడుకును కొట్టడం, చుట్టుపక్కల వారితో తరుచూ గొడవ పడుతుండటంతో విసిగిపోయిన తల్లిదండ్రులు నిద్రిస్తున్న కూతురికి ఉరేసి చంపేశారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యం వెలుగులోకి వచ్చింది. ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదివారం మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చెప్యాల ఎల్లవ్వ-నర్సయ్య దంపతుల కూతురు ప్రియాంక (27) ఏడేండ్లుగా మానసిక సమస్యతో బాధపడుతున్నది. తల్లిదండ్రులు ప్రియాంకకు పలు దవాఖానల్లో చికిత్స చేయించారు. అనేక ఆలయాలకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో వ్యాధి నయం కావడంతో 2020లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం దర్గపల్లికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. వీరికి 13 నెలల బాబు ఉన్నాడు. వీరు కరీంనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇక కూతురు కాపురం సజావుగా సాగుతుందనుకుంటున్న తరుణంలో నెల క్రితం ప్రియాంకకు వ్యాధి తిరగబెట్టింది. అప్పటినుంచి ఆమె చుట్టుపక్కల వారిని దూషిస్తూ గొడవపెట్టుకొంటుంది. భర్తతోపాటు 13 నెలల బాబుపైనా దాడి చేస్తున్నది. భర్త.. ప్రియాంక పరిస్థితిని వారి తల్లిదండ్రులకు తెలిపాడు. వారు కరీంనగర్‌కు వచ్చి దవాఖానలో చికిత్సచేయిస్తామని కూతురిని ఇంటికి తీసుకెళ్లారు. తరువాత ప్రియాంకను స్థానిక బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయానికి తీసుకెళ్లి అక్కడ మూడు రోజులపాటు ఉంచారు. అయినప్పటికీ ప్రియాంక విపరీత చేష్టల్లో మార్పురాలేదు. ఈనెల 14న రాత్రి ఒంటి గంటకు ఇంట్లో నిద్రిస్తున్న కూతురిని నూలు దారంతో ఉరేసి చంపేశారు.గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అందించిన సమాచారం మేరకు భర్త.. ప్రియాంక మృతదేహాన్ని నంగునూరుకు తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి ప్రియాంక మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ డయల్ 100కు ఫోన్ చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు చుట్టుపక్కల వారిని విచారించారు. వారిచ్చిన సమాచారం మేరకు ప్రియాంక తల్లిదండ్రులు నర్సయ్య-ఎల్లవ్వను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నేరాన్ని అంగీకరించారు. పోలీసులు హత్యకు ఉపయోగించిన నూలు దారాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## సమ్మక్క, సారలమ్మ దర్శనం నిలిపివేత.. ఎందుకంటే?

**సమస్యలు పరిష్కరించలేదని పూజారుల తీర్మానం**

**తాడ్వాయి, మే 19:** తమ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 29, 30 తేదీల్లో మేడారంలో అమ్మవార్ల దర్శనం నిలిపివేస్తున్నట్టు సమ్మక్క, సారలమ్మ పూజారులు తెలిపారు. ఆదివారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూజారులు, వాటాదారులు సమావేశం నిర్వహించారు. వరంగల్‌లోని మేడా రం సమ్మక్క, సారలమ్మ కార్యాలయాన్ని ఖాళీ చేయించి తమ ఆధీనంలోకి తీసుకునేందుకు భద్రకాళి దేవస్థాన పూజారులు మం త్రులు, ఎమ్మెల్యేల ద్వారా దేవాదాయ శాఖ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.1972లో అప్పటి మంత్రి పోరిక జగన్నాయక్ మేడారం జాతర కార్యాలయం కోసం వరంగల్‌లో స్థలాన్ని కేటాయించారని, నిధులు సమకూరక భద్రాకాళి, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయాల నుం చి 2 కోట్లు సేకరించి నగర నడిబొడ్డున ఆఫీ సు నిర్మించారని గుర్తుచేశారు.

ఈ భవనం లోనే అన్ని దేవాదాయ శాఖ కార్యాలయాలు కొనసాగుతున్నప్పటికీ.. మేడారం కార్యాలయాన్ని ఖాళీ చేయించి, వేద పాఠశాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అమ్మవార్లకు కేటాయించిన స్థలంలోనే కార్యాలయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ క్రమంలోనే రెండు రోజులు దర్శనం నిలిపివేస్తామని, అధికారులు స్పందించకుంటే జూన్ మొదటి వారంలో వరంగల్‌లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మంత్రి చేయూత

**-ఆర్థిక సాయం అందజేసిన మంత్రి జూపల్లి**

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మే 19:-

చిన్నంబావి మండలం బెక్కెం (పెద్ద బిల్క్) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండారి తిరుపాల్ అనారోగ్యంతో మృతి చెందడం తో భౌతిక కాయాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు వినతి మేరకు వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల వినతి మేరకు వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ జేడ్పిటీసి కృష్ణ ప్రసాద్ యాదవ్, చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్, కురుమూర్తి,హెూటల్ రాముడు, డిఎన్ రాము, చంద్ర శేఖర్, గోవింద్,రాము,తదితరులు,పాల్గొన్నారు.

